పెన్ పవర్
తెలంగాణ రౌండప్



నిరంజన్ కాలనీలో, రెండు పర్మిషన్‌ల ఒకే కమర్షియల్ కాంప్లెక్స్..



టెక్ మహీంద్రా ఎదురుగా, స్టిల్ట్+2 పర్మిషన్‌తో 5 అంతస్తులు..

# పట్టణ ప్రణాళికలో..! అవినీతి బాగోతం..?

- రెండు పర్మిషన్‌లు...! ఒకే కమర్షియల్ కాంప్లెక్స్‌పై ప్రశ్నల వెల్లువ..!
- అధికారపార్టీ నేతల సిఫార్సుల మాటున..! అనుచరుల అక్రమ కట్టడాల దందా..!

- కులమే బలంగా..! ఆ సామాజిక వర్గానికి చెందినవారికి సెటిల్మెంట్‌ల ప్రాధాన్యత..!
- మొదటి విడుతలో అధికారుల వాటా..? ఆ తర్వాత తిలాపాపం తలాపిడికెడు..!
- దుండిగల్ 10వ వార్డు 'నిరంజన్' కాలనీలో..! టిజి-బిపాస్ చట్టానికి తూట్లు..!
- అక్రమార్జనే ధ్యేయంగా..! అక్రమ కట్టడాలే లక్ష్యంగా అధికారుల విధుల నిర్వహణ..?




దర్గాహ్ సమీపంలో, రెండు అనుమతుల ఒకటే కమర్షియల్ భవనం..

-4లో

- దుండిగల్ సర్కిల్-59 'సిఎంసి'లో ఆ ఇద్దరి అధికారుల బరితెగింపు..!
- టౌన్‌ప్లానింగ్‌ను ఏలుతున్న కరప్షన్ అధికారుల కనుసన్నల్లో దందా..!
- నిబంధనలు పాటించరు..! అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించరు..!
- టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ ఉన్నదే..! అధికారుల కరప్షన్ కోసమేనని నిరూపణ..?
- ఒంటెద్దు పోకడలతో పట్టణ ప్రణాళికా అధికార యంత్రాంగం..!
- ఏసిపి-టిపిఎస్ విధుల నిర్వహణపై సర్వత్రా విమర్శల వెల్లువ..?
- డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా "బెల్లం కొట్టిన రాయిలా" మౌనం..!
- ఉన్న బాధ్యతలకే దిక్కులేదంటే..! అదనంగా 'నిజాంపేట్' సర్కిల్‌లో ఇంచార్జ్..
- దుండిగల్ సర్కిల్ పట్టణ ప్రణాళికలో కొనసాగుతున్న అక్రమ కట్టడాల దందా..!
- చట్టాలు రూపొందించడం వరకేనా..! అమలుకు నోచుకోని టిజి-బిపాస్ చట్టం..!

అటు బీఆర్ఎస్ నేతకు.. ఇటు కాంగ్రెస్ యువనాయకునికి స్నేహితుడట.. ఇద్దరు నేతల ముద్దుల స్నేహితునికి సెటిల్మెంట్‌ల దందా అప్పగింత..! అధికారుల్లో అయినా పారదర్శకత ఉందనుకుంటే అదీలేదు.. అక్రమ కట్టడాల దందాలో, 'మొన్న' బహదూర్‌పల్లిలో, 1500 గజాల అక్రమ షెడ్డుకు..! రూ.లక్షల్లో వసూల్..? నేడు గండిమైసమ్మ సమీపంలో 10వ వార్డు "నిరంజన్" కాలనీలో రెండు పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌కు..? పైసా పెట్టుబడి లేదు..! ప్రశ్నించే అధికారులు లేరు..! ఓ అధికారపార్టీ నాయకుల తోపాటు, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధికి కూడా స్నేహితుడేనట.. అక్రమ కట్టడాల దందాలో స్నేహితుడిని రంగంలోకి దింపారు..! అధికారుల సంగతి మేము చూసుకుంటాం అక్రమ నిర్మాణాల సంగతి, సెటిల్మెంట్‌ల కాంట్రాక్ట్ వ్యవహారం నువ్వు చూసుకో.. బలే చవక బేరం కదా..! దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలో ఈ కొత్తరకం అక్రమ నిర్మాణాల దందా ఆల్‌రెడీ మొదలైంది..? ఓ చోటా నాయకున్ని, తన ఫ్రెండ్‌గా అడ్డు పెట్టుకుని అక్రమ నిర్మాణాలతో చేస్తున్న దందా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతోంది.. అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోకుండా, తానే మేనేజ్ చేస్తానని ఓ వ్యక్తి నిర్మాణ దారులతో ఒప్పందం కుదుర్చుకుని అందరికీ సెటిల్మెంట్‌లు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, జూలై 12:

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఎన్డీఎస్‌ఏ సిఫార్సుల అమలులో ప్రభుత్వం విఫలం



**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) సిఫార్సులను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు విమర్శించారు. ఆ సిఫార్సులను అమలుచేసి కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరావాస చర్యల నిర్వహణలో, ప్రాజెక్టు పునరుద్ధరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ప్రాజెక్టును పునరుద్ధరించడానికి ఎన్డీఎస్‌ఏ సిఫార్సులను సకాలంలో అమలు చేయకపోవడం వల్ల అటు తాగునీరు, ఇటు సాగునీరు అందక రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిసెంబరు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దాదాపు రెండున్నరేళ్లకుపైగా అది పలు

-5 లో

## తెలంగాణలో ఉన్నది హైబ్రిడ్ కాంగ్రెస్

### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణకు అన్యాయం చేయడంలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని, తెలంగాణలో ఉన్నది హైబ్రిడ్ కాంగ్రెస్ అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్.. సాగునీటికి ఇబ్బందులు లేని పరిస్థితి కల్పించారు. దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలవడంలో కేసీఆర్ పాత్ర కీలకం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతాంగం పరిస్థితి ఆగమైంది. మేడిగడ్డను పునరుద్ధరించాలని రిటైర్డ్ ఇంజినీర్లు సూచిస్తే.. వారిని జైల్లో పెడతా అని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరిస్తున్నారు. సీఎం వ్యాఖ్యలపై ఎలాంటి కేసులు పెట్టాలో డీజీపీ ఆలోచించుకోవాలి. నీళ్లు నిల్వ చేస్తే భద్రాచలం కొట్టుకుపోతుందని అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. దీనిపై చర్చకు మంత్రి ఉత్తమ్ సిద్ధమా? రేవంత్‌రెడ్డి పాలనలో 50 శాతం నేరాలు పెరిగాయి. కాంగ్రెస్ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదు" అని జగదీశ్‌రెడ్డి విమర్శించారు.

# పట్టణ ప్రణాళికలో..! అవినీతి బాగోతం..?



బహుదూర్‌పల్లిలో నోటీసులిచ్చిన తర్వాత సిద్దార్థ అక్రమ నిర్మాణం ఇలా..



ఏసీపి అలా సీజ్ చేస్తే, ఇలా కమర్షియల్ భవనం సిద్ధం.. తాజా టిఫిన్స్ పక్కన..




- 3 పేజి తరువాయి

టౌన్‌ప్లానింగ్ అధికారుల బరితెగింపు విధుల నిర్వహణ, అక్రమార్కులకు వరంగా మారింది.. మరోవైపు అక్రమ నిర్మాణాలకు అధికారపార్టీ నాయకుల సిఫార్సుల బెడద, రోజురోజుకు గజ్జి–తామరలా విస్తరిస్తుంటే..! ఈ గల్లీ నాయకుల అనుచరులు–స్నేహితుల పేరిట, అక్రమ కట్టడాల దందా చేయిస్తూ, దిగజారి పోతున్నారు.. కొందరు గల్లీ నాయకులు ఖద్దరు చొక్కాలతో నేతలుగా చెలామణీ అవుతూ.. స్వపక్ష–విపక్ష నేతలు తమ అనుచరులతో, దందా సాగిస్తూ.. ఇలాంటి ప్రమాదకర అక్రమ నిర్మాణాలకు సహకరించడంపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు..

**దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల ఘనకార్యాలు మచ్చుకు మరికొన్ని.. తాజా టిఫిన్స్ పక్కన ఏసిపి శ్రీనివాస్ సమక్షంలో సీజ్‌చేసి, కూల్చేసిన అక్రమ నిర్మాణం ప్రస్తుతం కమర్షియల్ బిల్డింగ్‌గా తయారైంది.. అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.. బహుదూర్‌పల్లిలో నోటీసులిచ్చిన బిల్డర్ సిద్దార్థ అక్రమ నిర్మాణం రంగులేశారు.. 1500 గజాల అక్రమ షెడ్డును కూల్చేసిన ఏసిపి శ్రీనివాస్ మళ్ళీ నిర్మాణం పూర్తిచేసినా, చర్యల్లేవు.. వీటన్నింటికీ ముడుపులు ఏమేరకు ముట్టాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. సమాధానం ఉందా సంబంధిత సారూ..! ఫోన్‌లే బ్లాక్ చేసి కరప్షన్‌కు తెగబడిన అధికారుల వద్ద సమాధానం ఏముంటుంది..? అన్న విమర్శలే సంధిస్తున్నాయి..**

దుండిగల్ సర్కిల్–59 సిఎంసి పట్టణ ప్రణాళికా విభాగంలో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.. గండిమైసమ్మ సమీపంలోని "నిరంజన్" కాలనీలో రెండు పర్మిషన్‌లు తీసుకుని ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణాలకు, అధికారపార్టీ నాయకుల స్నేహితులు, తమ సామాజిక వర్గానికి చెందిన అనుచరులతో, సెటిల్మెంట్‌ల వ్యవహారం చూస్తున్నట్టు తాజాగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..మరోవైపు ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా కీలకంగా సహకరిస్తున్నట్టు అక్రమ కట్టడాల దినదినాభివృద్ధి అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు..




తాజా టిఫిన్ పక్కన ఇలా సీజ్ చేస్తే..

## ఓ మార్వాడి డబుల్ పర్మిషన్.. సింగిల్ నిర్మాణం..

టౌన్‌ప్లానింగ్ అధికారుల బరితెగింపు ఖాతాలో ఓ మార్వాడి అక్రమ నిర్మాణం వెనుక అధికరులే అండగా ఉన్నట్లు తెలుస్తుంది.. దుండిగల్ పియస్ సమీపంలో, హైవే రోడ్డును ఆనుకుని ఉన్న రెండు ప్లాట్లకు, ఓ మార్వాడి రెండు పర్మిషన్‌లు తీసుకుని, ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌తో, అక్రమ సెమీ సెల్లార్ నిర్మాణం చేపట్టడంలో ఓ టౌన్‌ప్లానింగ్ అధికారి సహకరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.. కొద్దిరోజులు పనులు నిలిపివేసిన అక్రమ నిర్మాణ దారుడు, సంబంధిత అధికారికి భారీగా డబ్బులు ముట్టచెప్పి, యధేచ్ఛగా పనులు చేపట్టాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఈ రెండు పర్మిషన్‌ల ప్రక్రియ అనేది ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, అధికారుల జేబులు నింపేదే, రెండు అనుమతులు ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌ల వ్యవహారంగా పలువురు ఆరోపిస్తున్నారు..

## రెండు పర్మిషన్‌లు కలిపి.. కమర్షియల్ కాంప్లెక్స్..

ఈ ఇద్దరి పేరుతో తీసుకున్న రెండు పర్మిషన్‌లు "ఇన్‌స్టాంట్ అప్రువల్ బిల్డింగ్ పర్మిషన్" పేరుతో పొందిన అనుమతుల వరకు బాగానే ఉంది.. ఆ తర్వాతే అధికారుల బరితెగింపు విధులు ఏవిధంగా ఉన్నాయో ఉన్నతాధికారులు గమనించాలి.. దుండిగల్ పట్టణ ప్రణాళిక అధికారులు కరప్షన్‌కే మొగ్గుచూపి పర్యవేక్షణ విస్మరించారని, ప్రస్తుతం ఈ నిర్మాణం చూస్తేనే స్పష్టమవుతుంది.. ఈ రెండు అనుమతులు కలిపి, 200 అడుగుల వెడల్పుతో ఉన్న నర్సాపూర్ హైవేకు, ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని పత్రికల్లో వచ్చినప్పటికీ..! దుండిగల్ డిప్యూటీ, ఏసిపి–టిపిఎస్, ఏమాత్రం పట్టించుకోక, అక్రమ నిర్మాణ దారుడు యధేచ్ఛగా నిర్మాణం చేపట్టడం అధికారులకు తెలియకుండా సాధ్యమేనా..? తమ చేతివాటానికే ప్రాధాన్యతనిచ్చారని తేటతెల్లం చేస్తోంది అనడంలో తప్పేముంది..? ఇదేనా అక్రమ కట్టడాల నియంత్రణ..? ఇదేనా టిజి–బిపాస్ చట్టం అమలు తీరుతెన్నులు..? నిబంధనల ఉల్లంఘనపై చర్యలేవి..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. సిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్..! వెంటనే స్పందిస్తారా లేదా..? వేచి చూడాలి..!

## 'నిరంజన్' కాలనీలో..! అధికారుల చేతివాటం..?

దుండిగల్ సర్కిల్ సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులకు నిర్మాణ చట్టాలు, అనుమతులు కేవలం "టిష్యూ పేపర్"లా భావిస్తున్నారు కాబోలు.. ప్రశ్నిస్తే చూపించుకునే ఆధారమే అయినప్పటికీ.. ఏమాత్రం విలువలేదని స్పష్టమవుతోంది.. టౌన్‌ప్లానింగ్ విభాగంలో పేరుకే ఒక "అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసిపి)– ఒక టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్(టిపిఎస్)" వీళ్ళకు సర్కిల్‌కు పెద్ద దిక్కుగా డిప్యూటీ కమిషనర్ ఉన్నప్పటికీ..! దుండిగల్ సర్కిల్–59 సిఎంసిలో టిజి–బిపాస్ చట్టానికి విలువ లేకుండా పోయింది.. నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు తీసుకోకుండా ఇలా బహిరంగంగానే సహకరించడం అలవాటుగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇదే 10వ వార్డులో టెక్ మహీంద్రా ఎదురుగా కూల్చేసిన అక్రమ నిర్మాణం మళ్ళీ నిర్మించినా చర్యలు శూన్యం.. టౌన్‌ప్లానింగ్ అధికారులు తాంబూలం ఎంత స్వీకరించారో అంటూ వ్యంగ్య ఆరోపణలు చేస్తున్నారు..



బహుదూర్‌పల్లిలో 1500 గజాల అక్రమ షెడ్డు..ఒకసారి కూల్చిందే..

## గల్లీ నాయకులు అనుచరులతో దందా..?

ఈ ఘనకార్యాల వెనుక ఒక్కో నిర్మాణానికి ఒక్కో సిఫార్సులు ఉన్నట్టు తెలుస్తోంది.. అధికారపార్టీ ముసుగులో కొందరు గల్లీ నాయకులు ఈ అక్రమ నిర్మాణాలకు సిఫార్సులు చేస్తుండగా..? వాళ్ళ అనుచరులు– స్నేహితులు అక్రమ నిర్మాణ దారులతో రూ.లక్షల్లో బేరం కుదుర్చుకుని ప్రశ్నించిన, కొందరికి సెటిల్మెంట్‌ల వ్యవహారం చక్కబెడుతున్నారట..? ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా పంచుకు తింటున్నారని విమర్శలు వస్తున్నాయి.. ఈ వ్యవహారంలో ప్రధానంగా అధికారులే కీలకంగా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి..! అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. తినమరిగిన కోడి ఇంటిపైకెక్కి కూత పెట్టినట్టు, మొన్న బహుదూర్‌పల్లి అక్రమ షెడ్డుకు మంచి గిట్టుబాటు అయినట్టుంది.. ప్రస్తుతం గండిమైసమ్మ సమీపంలోని 10వ వార్డు నిరంజన్ కాలనీలో రెండు రెసిడెన్షియల్ అనుమతులతో, ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌కు కూడా సంబంధిత వ్యక్తే, సెటిల్మెంట్‌లు పూర్తిచేసి, అక్రమ నిర్మాణం చకచకా 5 అంతస్తులు నిర్మించినా, అధికారుల చర్యలు లేవంటే అమ్ముడు పోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..

## వేరువేరు పర్మిషన్‌ల వ్యవహారం ఇలా..

గండిమైసమ్మ సమీపంలోని 10వ వార్డులో నిరంజన్ కాలనీలో "జనార్ధన్ రెడ్డి, లావణ్య" భార్యా భర్తలకు సంబంధించిన రెండు ప్లాట్‌లకు వేరువేరుగా అనుమతులు మంజూరు చేశారు.. "లావణ్య" ఫైల్ నెంబర్: 013564/DUND/00157/IABP/ 2025.. పరిమిట్ నెం: 0094/DUND/-IABP/2025 తేదీ 30/08/2025న పర్మిషన్ మంజూరు చేయగా.. జనార్ధన్ రెడ్డి ఫైల్ నెంబర్: 013555/DUND/00156/– IABP/2025.. పర్మిట్ నెంబర్: 0095/DUND/IABP/2025.. తేదీ: 30/08/2025న మంజూరు చేసినట్టు.. వేరు వేరు అనుమతులు ఉన్నాయి.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 60, ప్లాట్ నెంబర్‌లు 90, 91,లో ఈ అనుమతులు మంజూరు చేశారు.. ప్లాట్ నెం.90 లావణ్యకు చెందిన 235 గజాలకు "స్టిల్ట్ ఫర్ పార్కింగ్ + 2 అంతస్తులకు" రెసిడెన్షియల్ పర్మిషన్ జారీచేశారు.. మరొకటి జనార్ధన్ రెడ్డికి సంబంధించిన ప్లాట్ నెంబర్ 91లో 354 గజాల స్థలానికి "స్టిల్ట్ ఫర్ పార్కింగ్ + 2 అంతస్తులకు" రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకున్నారు.. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణమే వివాదానికి దారి తీస్తుంది..

# ఆకలితో ఉన్నవారికి అన్నదానం... మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా 'ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్'

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం పట్టణంలోని సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్, మంగళగూడెం ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలు, నిరాశ్రయులకు ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట భోజనం అందించి మానవత్వాన్ని చాటారు.ప్రతి నెలా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా ఆహార పొట్లాలు పంపిణీ చేస్తూ వారి ఆకలి తీర్చడం విశేషం. ఈ సేవా కార్యక్రమానికి దున్న వినీత్ రాజ్ -- విజయశ్రీ దంపతులు ఆర్థిక సహాయం అందించి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆకలితో బాధపడే ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాదిన్ని వీరబాబు ఆనంద్ పాల్, ట్రెజరర్ మాధవి, తోకల వెంకన్న, రుద్ర రేణుక, ద

తోకల లక్ష్మి, సాదిన్ని పద్మమ్మ, లింగనబోయిన స్వాతి, తోకల మాధవి, ఇడిపి పుష్పతో పాటు పలువురు మహిళలు పాల్గొని ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.సమాజంలో ఆకలితో ఉన్నవారికి అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను స్థానికులు అభినందించారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్)కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి...



**హైదరాబాద్ పెన్ పవర్:** పెబ్బేరు మండల కేంద్రంలో జి సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించి విజయవంతం చేయాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని కోరారు.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు, ఓటరు జాబితాలో పేరు లేకపోయిన వారు, చిరునామా మార్పు, పేరు లేదా ఇతర వివరాల సవరణ, తొలగింపు వంటి సేవలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పొందవచ్చని తెలిపారు.ఓటరు జాబితా పరిశుభ్రంగా,పారదర్శకంగా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కోరారు.ప్రజలకు ఈ కార్యక్రమంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ చేపట్టిన ఆటో ప్రచారం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి వార్డు, ప్రతి వీధి, ప్రతి కాలనీకి ఈ ప్రచారం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, బాధ్యతాయుతమైన ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు,నాయకులు యుగంధర్ రెడ్డి,సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్,సత్యనారాయణ, మల్లేష్,రామన్ గౌడ్,రణధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఎస్ఏ సిఫార్సుల అమలులో ప్రభుత్వం విఫలం

-3 పేజి తరువాయి

నివేదికలను ఇచ్చింది.
బ్యారేజీల కుంగుబాటుకు గల మూల కారణాలను కనుగొనడానికి జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఆ సిఫార్సులను అమలు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ మూడు బ్యారేజీలను ఇప్పటికీ పునరుద్ధరించలేదు. దీనివల్ల ముఖ్యంగా ఈ ఏడాది కరవు పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు దాదాపు 200 టీఎంసీల గోదావరి జలాలను వినియోగించుకోలేకపోయారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ ఏడాది జూన్ 30న ఈ మూడు బ్యారేజీలపై రాష్ట్రానికి మార్గదర్శనం చేయడానికి ఎన్డీఎస్ఏ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసిందని నిన్న మీరు పేర్కొన్నారు. పునరావాస ప్రక్రియ బాధ్యత ఈ కమిటీదే అని మీరు చెప్పడం, డ్యామ్ యజమానిగా మీ బాధ్యత నుంచి తప్పుకోవడమే అవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు జలాలను రాష్ట్ర ప్రజలకు వీలైనంత త్వరగా ఉపయోగపడేలా చూడాలి" అని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

**మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనమివ్వాలి**

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల, ఏజెన్సీల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. రామచందర్‌రావు వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా మిడ్‌డే మీల్స్ కార్మికులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వల్ల హనుమాండ్లు, ప్రధాన కార్యదర్శి బాబాయి, నాయకులు మంజుల, సంతోషి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ట్రెక్కింగ్‌కు వెళ్లి హైదరాబాద్ మహిళ మృతి






**హైదరాబాద్ పెన్ పవర్:** ట్రెక్కింగ్‌కు వెళ్లి మహిళ మృతిచెందిన ఘటన వికారాబాద్ జిల్లా అనంతగిరిలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ప్రియాంక మోల్ (47).. ట్రెక్కింగ్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధరించారు. హైదరాబాద్‌కు చెందిన ఆమె ఓ ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నారు.

స్థానికులు, మృతురాలి కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వారాంతపు సెలవు కావడంతో హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌కు చెందిన ప్రియాంక మోల్, మరో ముగ్గురు కుటుంబసభ్యులు విహారయాత్ర కోసం ఆదివారం ఉదయం అనంతగిరి అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. తొలుత నందిఘాట్ పరిసరాల్లో తిరిగారు. అనంతరం ట్రెక్కింగ్ చేస్తూ వ్యూపాయింట్ దగ్గరకి వెళ్లి అనంతగిరి అటవీ ప్రాంతాన్ని తిలకించారు. ఈ క్రమంలో ప్రియాంక మోల్ తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు వెంటనే ఆమెను నాలుగు కి.మీ దూరంలో ఉన్న వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. ప్రియాంక గుండెపోటుతో మృతిచెందినట్లు తెలిపారు. అప్పటి వరకు తమతో సరదాగా గడిపిన ప్రియాంక మోల్ విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

## గూడూరు సమీపంలో చిరుత ఆనవాళ్లు

అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ సూచన




**హైదరాబాద్ పెన్ పవర్:** గూడూరు మండల కేంద్ర సమీపంలోని కోడి చెరువు ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వ్యవసాయ క్షేత్రంలో గుర్తించిన పాదముద్రలు ప్రాథమికంగా చిరుతపులివేనని అటవీశాఖ అధికారులు వెల్లడించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం ఓ రైతు తన పొలం వద్దకు వెళ్లగా సమీపంలోని దట్టంగా పెరిగిన జీలుగు మొక్కల్లో ఏదో జంతువు కదలికలను గమనించాడు. దీంతో భయాందోళనకు గురైన రైతు ఆదివారం ఉదయం ఇతర రైతులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించగా జంతువు పాదముద్రలు కనిపించాయి. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి పాదముద్రలను పరిశీలించగా, అవి ప్రాథమికంగా చిరుతపులికి చెందినవేనని నిర్ధారించారు. అయితే పూర్తి నిర్ధారణ కోసం మరింత పరిశీలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరం లేకుండా ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని, చిరుత కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట

గురుకుల పాఠశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



**హైదరాబాద్ పెన్ పవర్:** వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల ప్రాంగణంలో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ చొరవ తీసుకుని చర్యలు చేపట్టించారు. సర్పంచ్ ఆదేశాల మేరకు డోజర్‌తో పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని పూర్తిస్థాయిలో తొలగించి పరిశుభ్రత కల్పించారు. వర్షాకాలంలో పాములు, విషపురుగుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించడమే ఈ చర్యల ఉద్దేశమని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన పారిశుద్ధ్య చర్యలను నిరంతరం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి, సిబ్బంది, విద్యార్థులు గ్రామపంచాయతీ చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అభినందిస్తూ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అల్వాల్ లో విషాదం.. చార్మినార్ ఏసీపీ చంద్రశేఖర్ భార్య ఆత్మహత్య..అసలేం జరిగింది?








**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలోని అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చార్మినార్ డివిజన్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ భార్య హేమలత (48) అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డారు.
పోలీసుల సమాచారం ప్రకారం.. చంద్రశేఖర్, హేమలత దంపతులు అల్వాల్ పరిధిలోని బృందావన కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో జులై 12న ఈరోజు హేమలత తన ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న అల్వాల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఆమె మరణానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. కుటుంబ కలహాలా? లేక మరేదైనా ఆరోగ్య సమస్యలా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భువనగిరి-చిట్యాల నాలుగు లేన్ల రోడ్డుకు శంకుస్థాపన



**హైదరాబాద్ పెన్ పవర్:** రామన్నపేటలో ఆదివారం స్టేజ్--1, ప్యాకేజ్--2/7లో భాగంగా రూ.339.59 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 109.3 కిలోమీటర్ల పొడవైన రహదారుల అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి నుంచి చిట్యాల వరకు రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, భువనగిరి--చిట్యాల నాలుగు లేన్ల రహదారి కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, రహదారి పూర్తయితే జిల్లాలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దశాబ్దాలుగా ఈ రహదారి విస్తరణ కోసం ప్రజలు ఎదురుచూస్తుండగా, ప్రజా ప్రభుత్వం ఆ కోరికను నెరవేరుస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, రహదారి భద్రత మెరుగుపడి, రవాణా సౌకర్యాలు విస్తరించి, ప్రాంతీయ వాణిజ్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు లభించనుందని పేర్కొన్నారు. అలాగే వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బెల్ట్ ట్రీట్‌మెంట్ వ్యాఖ్యలపై
# రిటైర్డ్ ఇంజినీర్ శాంప్రసాద్ రెడ్డి కంటతడి





**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రిటైర్డ్ ఇంజినీర్లను జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రిటైర్డ్ ఇంజినీర్ శ్యాంప్రసాద్ రెడ్డి స్పందించారు. మాపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధించాయన్నారు. తాజాగా ఓ న్యూస్ చానల్?తో మాట్లాడిన ఆయన.. ఆనాడు మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టడాన్ని తాము వ్యతిరేకించామని, కేసీఆర్ కు వ్యతిరేకంగా చాలా సార్లు మాట్లాడితే పేపర్లలో హెడ్ లైన్స్ లో వచ్చినా కేసీఆర్ మమ్మల్ని పిలిపించుకుని మాట్లాడారే తప్ప విమర్శించలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కన్నెపల్లి వద్ద నీటిని పంపింగ్ చేయడానికి సరిపడా నీరు ఉందని ఎన్డీఎస్ఏ చెప్పినట్టుగా నీటిని పంపింగ్ చేయవచ్చన్నారు. కరువు హెచ్చరికల నేపథ్యంలో వెంటనే అలర్ట్ కాకపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తప్పవన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తూ ఈ మిషన్ చేయాల్సి ఉంటుందన్నారు.

**కంటతడి:**

మాకు ఏ పార్టీతో సంబంధం లేదని నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడామని మీరు ఎప్పుడు పిలిచినా సహకరించడానికి

సిద్ధంగా ఉన్నామన్నారు. కలిసి పని చేయడానికి సైట్లో ఉండి పర్యవేక్షించడానికి ఫ్రీ ఆఫ్ కాస్ట్ తో సిద్ధంగా ఉన్నామని మంత్రితో చెప్పామన్నారు. ప్రభుత్వ సర్వీసులో ఎంతో నిష్టతో పని చేశానని ఇప్పుడు ఇలాంటి అపనింద వేయడం తట్టుకోలేకపోతున్నానంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

# ప్రభుత్వ బడికి పంపితే బంపర్ ఆఫర్..




**హైదరాబాద్ పెన్ పవర్:** పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే చాలు.. నెలకు 25 కిలోల అదనపు బియ్యం, ఇంట్లోకి ఒక రైస్ కుక్కర్, ఐదో తరగతి పూర్తవ్వగానే చేతికి సరికొత్త సైకిల్ ! వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా, ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునేందుకు మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామపంచాయతీ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం ఇప్పుడు సూర్యాపేట జిల్లావ్యాప్తంగా మారుమోగిపోతోంది. ప్రైవేట్ పాఠశాలల వ్యామోహంలో పడి ప్రభుత్వ బడిలో అడ్మిషన్లు తగ్గిపోవడం, పాఠశాల మూతపడే ప్రమాదంలో పడటంతో సర్పంచ్ నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని పాలకవర్గం ఈ వినూత్న విప్లవానికి తెరలేపింది. బడిలో చేరే ప్రతి విద్యార్థికి ఉచితంగా స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, విద్యా సామగ్రి అందించడంతో పాటు, కుటుంబానికి ఆసరాగా నిలిచేలా ఈ బంపర్ ఆఫర్లను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ అద్భుతమైన నిర్ణయానికి ఉపసర్పంచ్ రాయి రమేష్‌తో పాటు వార్డు సభ్యులంతా జై కొట్టారు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీకి అడ్డుకట్ట వేసి, మన ఊరి బడిని మనమే బతికించుకుందామంటూ గ్రామపంచాయతీ ఇస్తున్న ఈ పిలుపు ఇప్పుడు సోషల్ మీడియాలో సైతం తెగ వైరల్ అవుతోంది.

# మట్టేవాడలో కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామాల్లో నిషేధిత, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు సీఐ వినయ్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామస్తులకు గుడుంబా, గంజాయి తదితర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో శాంతియుతంగా జీవిస్తూ చట్టాలను గౌరవించాలని సీఐ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** వైద్య సేవల్లో నాణ్యతకు, మానవత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. శంషాబాద్‌లో ఆదివారం మెడ్ఔరా స్పెషాలిటీ అండ్ వెల్‌నెస్ క్లినిక్ ను ఆయన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్లినిక్‌ను స్థాపించిన డాక్టర్ ఎం. హనుమంత రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొనమల దేవేందర్, రాజేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, జనార్ధన్, అమరేందర్ రెడ్డి, రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సొంత గ్రామాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సొంత గ్రామమైన అక్కంపేట అభివృద్ధిని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు విమర్శించారు. ఆదివారం బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కంపేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తొలుత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అక్కంపేట గ్రామ అభివృద్ధికి చేసిందేమీ లేదని ఆరోపించారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా గ్రామాన్ని సందర్శించినప్పుడు రెవెన్యూ గ్రామ హోదా, జూనియర్ కళాశాల, పశువైద్యశాల, ప్రభుత్వ ఆస్పత్రి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు, మోడల్ గ్రామంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. అధికారం మారినా ప్రజల పరిస్థితి మారలేదని, ప్రజలను మోసం చేసే రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. అక్కంపేట గ్రామానికి వచ్చిన సమయంలో దళితుడు సిలువేరు జాన్ ఇంట్లో భోజనం చేసిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని కాళీ ప్రసాద్ రావు ఆరోపించారు. అనంతరం బీజేపీ బృందంతో కలిసి సిలువేరు జాన్ ఇంటిని సందర్శించి, ప్రభుత్వం ఏడాది లోపు ఇల్లు నిర్మించకపోతే తాను వ్యక్తిగతంగా సొంత ఖర్చుతో ఇల్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, చౌల్లపల్లి సర్పంచ్ మోరె రాజేశ్వరరావు, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులపురం, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శులు బయ్యా పైడి ఆచార్య, రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేయడం పార్టీ శ్రేణుల బాధ్యత అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హనుమకొండ భవానీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మండలాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన డేటాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఎస్ఐఆర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ఓటర్లు అవసరమైన దరఖాస్తులను గడువులోగా సమర్పించేలా సహకరించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఒక్క అర్హుడూ ఓటరు జాబితాకు దూరం కాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా వర్షాలు కురవాలి.. ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా జీవించాలని ఎమ్మెల్సీ, ఆదివాసి కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర చైర్మన్ శంకర్ నాయక్ ఆకాంక్షించారు. ఆదివారం పాలకవీడు మండలం కల్మెట తండాలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవమైన శీత్లా భవాని (శీతలా మాత) పండుగ వేడుకల్లో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిజనులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ "శీత్లా పండుగ బంజారా (లంబాడా) గిరిజనుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక. ప్రకృతిని, శీత్లా మాతను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని, అంటువ్యాధులు, వేసవి తాపం నుంచి ప్రజలు రక్షణ పొందాలని ఈ పండుగను జరుపుకుంటారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. పండుగ సందర్భంగా గిరిజన మహిళలు గుగ్గిళ్లు వండి శీత్లా మాతకు నైవేద్యం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గిరిజన మహిళలు, యువకులతో కలిసి సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోతీలాల్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.వి. సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, గ్రామ సర్పంచ్ భూక్యా చరణ్, జాన్‌పహాడ్ సర్పంచ్ కవిత కిరణ్ నాయక్, నాయకులు నాగరాజు, రాము, శోభన్, సైదా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# స్కాంల ప్రభుత్వం పోయి స్కీముల ప్రభుత్వం వచ్చుడు ఖాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** స్కామ్‌ల ప్రభుత్వం పోయి, మళ్లీ స్కీంల ప్రభుత్వం రావడం ఖాయం అని, కేసీఆర్ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం ఎస్ఐఆర్, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు అంశాలపై.. పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి హరీష్ రావు మాట్లాడారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేసి యావత్తు తెలంగాణ మీ వైపు చూసేలా చేశారని కితాబునిచ్చారు. పటాన్‌చెరు గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని ప్రశంసలు వర్షం కురిపించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రారంభించిన సర్ ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ కారణంగా ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగి ఎన్నికల ఫలితాలు మారాయని ఆరోపించారు. జీహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే నాయకులు సర్‌ను సీరియస్‌గా తీసుకోవాలని, బీఎల్ఏలను చురుకుగా పనిచేయించాలని సూచించారు.

రేవంత్‌రెడ్డి రూ.30 వేల కోట్ల విలువైన భూములను విక్రయించాడని ఆరోపించిన ఆయన, బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని అన్నారు. వేలకోట్ల ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు 'ఈట్ కా జవాబు పత్తర్ సే దేనా' అంటూ కితాబిచ్చారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించకుండా.. అందాల పోటీలు, బోధి భవన్ వంటి కార్యక్రమాలకు రూ. వందల కోట్ల ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. సిగాచి ప్రమాదంలో 54 మంది మృతి చెందినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం చేయలేదని, కంపెనీ యాజమాన్యమే పరిహారం చెల్లించిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పటాన్ చెరు పట్టణంలో రూ.200 కోట్లతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. పటాన్‌చెరులో ఐటీ పార్క్ కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వం అమ్ముకుందని ఆరోపించారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**రెండు లక్షల సభ్యత్వంతో కేసీఆర్‌కు గిఫ్ట్ అందిస్తాం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

ఎస్ఐఆర్ అంశంపై బూత్ లెవెల్ స్థాయి నుండి కార్యకర్తలను అప్రమత్తం చేయడంతో పాటు.. అవగాహన సదస్సులు నిర్వహిస్తూ.. ప్రతి ఓటును కాపాడుకుంటున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. త్వరలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ అంశంలోనూ రెండు లక్షల సభ్యత్వం నమోదు చేసి కేసీఆర్‌కు బహుమతిగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ మాజీ చైర్మన్ బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి..



**హైదరాబాద్ పెన్ పవర్:** గుర్తు తెలియని రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి, భువనగిరి రైల్వే స్టేషన్ల మధ్య ఆదివారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు(ఎం) మండలం సారగండ్లగూడెంకు చెందిన నవీన్ (35) శుక్రవారం తన భార్య, పిల్లలను సొంత ఊరికి పంపించి, తాను వరంగల్‌లో పని ఉండడంతో "భువనగిరి నుంచి డైరెక్ట్‌గా ఊరికి వస్తాను" అని చెప్పి వరంగల్ వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని శనివారం సాయంత్రం 6 గంటలకు తన భార్యకు ఫోన్ చేసి, "నేను కాజీపేట రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూస్తున్నాను. రైలులో తిరిగి వస్తున్నాను" అని తెలిపాడు. ఆదివారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు ముందు గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి ప్రమాదవశాత్తు కిలోమీటర్ 240/37-35 వద్ద, యాదాద్రి రైల్వే స్టేషన్, భువనగిరి రైల్వే స్టేషన్ల మధ్య మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడికి భార్య మనీషా, రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కృష్ణారావు తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వానలు ఇక పడవా? తాగు, సాగునీటికి ఇబ్బందులు తప్పవా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సాగునీటికి ఇబ్బందిగా మారింది. గత కొన్నిరోజులుగా వానలు పడకపోవడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. అనేక మండలాల్లో కరువు నెలకొంది. వానలు పడతాయని అలెర్ట్ చేస్తున్నప్పటికీ పడకపోవడంతో రైతులు దీనంగా మేఘాల వైపు చూస్తున్నారు. మబ్బులు చూసి పంటను వేయలేకపోతున్నారు. ఇప్పటికే అనేక మంది రైతులు సాగుకు దూరంగా ఉన్నారు. మరొకవైపు మధ్య ఉత్తరప్రదేశ్‌పై అల్పపీడనం కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా ఏర్పడిందని తెలిపింది. రానున్న కొద్ది గంటల్లో అల్పపీడనం క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పింది.

**ఏపీలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు...**

ఆంధ్రప్రదేశ్ లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. అనేక ప్రాంతాల్లో చినుకు పడుతున్నా సాగుకు సరిపోయినంత నీరు మాత్రం పడటం లేదు. కొన్ని జిల్లాల్లో వానలు పడుతున్నాయి. ముఖ్యంగా రాయలసీమలో వానలు అస్సలు వానలు పడకపోవడంతో కరువు ఛాయలు అలుముకున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని అమరావతి వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ను వాతావరణ శాఖ జారీ చేసింది. దీంతోపాటు తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో తేలికపాటి వానలు పడతాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాయలసీమలో మాత్రం వానలే పడటం లేదు. నైరుతి రుతు పవనాలు ప్రవేశించిన తొలినాళ్లలో పడిన వానలే తప్ప తర్వాత ముఖం చాటేశాయి.

**తెలంగాణలో వానలు...**

తెలంగాణలో కూడా వానలు పెద్దగా కురవడం లేదు. పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు తగ్గినప్పటికీ ఉక్కపోత మాత్రం తగ్గలేదు. దీంతో తెలంగాణలో విద్యుత్తు వినియోగం గత కొద్ది రోజుల నుంచి పెరిగింది. దాదాపు ఎక్కువ జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదవుతుందని అధికారులు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వానలు పడవని ముందే వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే ఇప్పట్లో వానలు పడే అవకాశం మాత్రం కనిపించడం లేదు. తెలంగాణలో అక్కడక్కడా వర్షాలు పడతాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రాజెక్టుల్లోకి కూడా నీరు చేరకపోవడంతో తాగు, సాగు నీటికి ఇబ్బందులు పడే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# బైక్ పార్కింగ్ పొరపాటు.. పెద్ద విషాదం : సీపీ సజ్జన్నార్ ఎమోషనల్ పోస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్నపాటి అజాగ్రత్త జీవితకాలపు విషాదానికి దారితీస్తుందనే చాటిచెప్పే సంఘటన ఇది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై పిల్లలు కూర్చుని ఉన్నప్పుడు తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సివుంటుంది. లేనిపక్షంలో పిల్లలను చేజేతులా కోల్పోయే ప్రమాదం ఉంది. హైదరాబాద్ లో ద్విచక్రవాహనం ఇంజిన్ ఆఫ్ చేయకుండా ఓ తండ్రి వదిలేయడం, బండి కూర్చున్న చిన్నారి ఒక్కసారిగా ఎక్సలేటర్ ఇవ్వడంతో ప్రమాదానికి గురైంది. దీనికి సంబంధించిన వీడియోను ఎక్స్ లో షేర్ చేసిన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి చిన్న పొరపాట్లు జీవితకాలం వెంటాడే శాపాలు అంటూ ఆయన ఎక్స్ లో రాసుకొచ్చారు."సాధారణంగా చిన్నారులకు బైక్ ఎక్కడం ఒక సరదా, యాక్సిలరేటర్ తిప్పడం ఒక సంబురం. కానీ, వాహనం స్టార్ట్ చేసి ఉన్నప్పుడు వారికి తెలియకుండానే వారు చేసే చిన్న పొరపాట్లు క్షణాల్లో ఊహించని ప్రమాదాలుగా మారుతున్నాయి. పిల్లలు యాక్సిలరేటర్ తిప్పగానే బైక్ ఒక్కసారిగా దూసుకుపోయి, వారు వాహనంతో సహా కింద పడిపోవడం లేదా ఇతర వాహనాలను ఢీకొనడం వంటి దృశ్యాలు భీతావహంగా ఉంటున్నాయి. కళ్లముందే నిమిషం వ్యవధిలో జరిగిపోయే ఇలాంటి దారుణాలను అడ్డుకోవాల్సింది తల్లిదండ్రులే" అని సీపీ సజ్జనార్ తన పోస్టులో సూచించారు.





ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి తల్లిదండ్రులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. వాహనం ఎక్కడ నిలిపివేసినా, వెంటనే ఇంజిన్ ఆపి, కీ (తాళం) తీసేయడాన్ని ఒక ప్రాథమిక నియమంగా మార్చుకోవాలని చెప్పారు. ఇంజిన్ ఆన్‌లో ఉన్న టూ-వీలర్‌పై చిన్నారులను ఏ పరిస్థితిలోనూ ఒంటరిగా కూర్చోబెట్టకూడదని, ముఖ్యంగా పిల్లల చేతులు యాక్సిలరేటర్‌కు అందేలా వాహనాల ముందు భాగంలో నిలబెట్టడం అత్యంత ప్రమాదకరమని తల్లిదండ్రులు గ్రహించాలని ఈ సంఘటన తెలియజేస్తోంది. వాహనం మీద పిల్లలు ఉన్నప్పుడు వారిపై నిరంతరం నిఘా ఉంచడం చాలా అవసరం అంటున్నారు.

చిన్న నిర్లక్ష్యంతో వారి సంబురాన్ని విషాదంగా మార్చుకోకూడదని, సురక్షిత ప్రయాణం బాధ్యతాయుత ప్రవర్తనతోనే సాధ్యమవుతుందని ఈ ఘటన నిరూపిస్తోంది. మనం పాటించే చిన్న జాగ్రత్తలే మన చిన్నారుల ప్రాణాలను కాపాడే కవచాలుగా మారుతాయని సీపీ సజ్జన్నార్ సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను, భద్రతా ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలని, కనీసం మన కళ్లముందే పిల్లలు ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఈ వీడియో మనకు హెచ్చరికను జారీ చేస్తోంది. ఇక సీపీ సజ్జనార్ షేర్ చేసిన వీడియో కేవలం ఒక హెచ్చరిక మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ ఒక భద్రతా పాఠంగా తీసుకోవాలని అంటున్నారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురుకాకుండా ఉండేలా జాగ్రత్త పడటమే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే గొప్ప రక్షణగా వ్యాఖ్యానిస్తున్నారు.

# బొత్స మేనల్లుడు ఎంపీనా లేక ఎమ్మెల్యేగానా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** విజయనగరం వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా జిల్లా పరిషత్తు చైర్మన్ గా ఉన్న వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను వచ్చే ఎన్నికల్లో ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా దేనికి పోటీ చేస్తారు అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే ఆయన రాజకీయ క్షేత్రం పూర్తిగా విజయనగరం జిల్లాగానే ఉంది. ఆయన జిల్లా అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనకు అక్కడే పట్టు ఉంది. అయితే విశాఖ జిల్లా భీమునిపట్నం అసెంబ్లీ ఇంచార్జిగా ఆయనకు వైసీపీ అధినాయకత్వం బాధ్యతలు అప్పగించింది. దాంతో ఆయన ఈ బాధ్యతను కూడా మోస్తున్నారు. అయితే ఆయన తగినంత సమయం భీమిలీలో వైసీపీని అభివృద్ధి చేసేందుకు ఇవ్వలేకపోతున్నారు అన్నది విమర్శగా ఉంది.

**అసలే కంచుకోటగా :**

ఇక భీమిలీ అన్నది సామాన్యమైన సీటు కాదు. ఇది టీడీపీకి కంచుకోటగా ఉంది. 1983 నుంచి ఇప్పటికి పది సార్లు అసెంబ్లీకి ఎన్నికలు జరిగితే మూడు సార్లు తప్ప మిగిలిన అన్ని సార్లూ టీడీపీ గెలిచింది. భీమిలీ నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఉంటుంది. అలాగే బీసీలు అధికం. మత్స్యకారులు యాదవులు నాగవంశీకులు ఇలా అనేక సామాజిక వర్గాలు భీమిలో రాజకీయాల్లో ప్రభావితం చేస్తాయి. చిన్న శ్రీను కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కావడం, భీమిలీ అసెంబ్లీలో కొంత భాగం విజయనగరం అసెంబ్లీ సీటుని ఆనుకుని ఉండడంతో ఆయనకు ఈ బాధ్యతకు అప్పగించారు అని అంటున్నారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైసీపీకి రాజీనామా చేసిన తరువాత వైసీపీ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే భీమిలీ వైసీపీకి చిన్న శ్రీను చుట్టపు చూపుగా వస్తున్నారు అన్న విమర్శలు సొంత పార్టీ నుంచే ఉన్నాయని అంటున్నారు.

**వర్గ పోరుతో పార్టీ :**

ఇక స్థానికులకే వైసీపీ ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని వైసీపీలో డిమాండ్ ఉంది. గతంలో కూడా అవంతికి బాధ్యతలు అప్పగించి సీటు ఇచ్చారు. ఆయన తీరా గెలిచిన తరువాత తన సొంత వర్గానికే మేలు చేశారు అని వైసీపీలో మొదటి నుంచి ఉంటున్న వారికి అన్యాయం జరిగింది అని గుర్తు చేస్తున్నారు. ఇక వర్గ పోరు అధికం అయి 2024 లో ఘోరంగా వైసీపీ ఓటమి పాలు అయింది అని అంటున్నారు. ఇపుడు కూడా స్థానికేతరుడిగా చిన్న శ్రీనుని వైసీపీ వర్గాలు అంటున్నాయి. దాంతో టీడీపీకి బలమైన కంచుకోటలో వైసీపీ మరింతగా ఇబ్బందులు పడుతోంది తప్ప ఎత్తిగిల్లలేకపోతోంది అని అంటున్నారు.

**ఎంపీగానే చాన్స్ :**

చిన్న శ్రీనుకి వచ్చే ఎన్నికల్లో విజయనగరం నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇస్తారు అని కూడా అంటున్నారు. ఎన్నికల సమయానికి సరైన నాయకుడికే టికెట్ దక్కుతుందని ఒక వైపు ప్రచారం సాగుతోంది. అయితే విశాఖ జిల్లాలో కూడా బొత్స హవా సాగుతున్న నేపథ్యంలో చిన్న శ్రీను భీమిలీ నుంచి ఎమ్మెల్యేగానే పోటీకి దిగుతారు అని అంటున్నారు. ఒకవేళ ఆయనకు ఆ ఉద్దేశం ఉంటే ఇప్పటి నుంచే పార్టీని పటిష్టం చేయాలని విజయనగరం జిల్లా రాజకీయాలను వదిలేసి పూర్తి కాలం వెచ్చించాలని పార్టీ నేతలు కోరుతున్నారు. అలా కాకుండా రెండు చోట్లా ఉంటే కనుక అది వైసీపీకే ఇబ్బంది అవుతుందని అంటున్నారు.

# బాంకీపూర్ ఉప ఎన్నిక : నితీన్ నబీన్ ఎం ప్రశాంత్ కిషోర్.. ఇద్దరి సత్తాకు అతిపెద్ద పరీక్ష





**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ సొంత నియోజకవర్గం బాంకీపూర్ ఉప ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా నితీన్ నబీన్ ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గానికి ఈ నెల 30న ఉప ఎన్నిక జరుగుతోంది. నితిన్ నబీన్ రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ స్థానం నుంచి జన సురాజ్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్(పీకే) పోటీకి దిగడంతో రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. అయితే పీకే రంగంలోకి దిగిన తర్వాత బీజేపీ తన అభ్యర్థిని మార్చివేదయడమే హాట్ టాపిక్ అవుతోంది. ఈ పరిణామాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న ప్రశాంత్ కిషోర్ బీజేపీ తనకు భయపడిందని చెప్పుకోవడంపై విస్తృత చర్చ జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా బీజేపీ తొలిసారిగా అభ్యర్థిని మార్చిందంటూ ప్రశాంత్ కిషోర్ చెబుతున్నారు. అయితే ఇందులో వాస్తవం లేదని బీజేపీ కొట్టిపడేస్తోంది. బాంకీపూర్ ఉప ఎన్నికకు బీజేపీ అభ్యర్థిగా తొలుత అభిషేక్ కుమార్ అనే నేతకు టికెట్ ఇచ్చారు. అయితే కుటుంబ వివాదాలు, ఇతర విమర్శలతో అభిషేక్ ను తప్పించి ఆయన స్థానంలో నీరజ్ కుమార్ సిన్హాకు టికెట్ ఇచ్చింది. అయితే ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకున్న ప్రశాంత్ కిషోర్ తనను తట్టుకోలేక బీజేపీ అభ్యర్థిని మార్చిందని ప్రచారం చేసుకోవడం ఆసక్తికర చర్చగా దారి తీసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కచోట గెలవని జనసురాజ్ పార్టీ అధినేత ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలనే లక్ష్యంతో ఈ ఉప ఎన్నికల బరిలో దిగారు. దీంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బీజేపీ కంచుకోటగా భావించే ఈ నియోజకవర్గం ప్రస్తుతం రాజకీయ ఉత్కంఠకు కేంద్ర బిందువుగా మారింది.

ఒకవైపు నితీన్ నబీన్, మరోవైపు ప్రశాంత్ కిషోర్ ఉండటంతో ఈ ఎన్నిక దేశవ్యాప్తంగా ఆకర్షిస్తోంది. బాంకీపూర్ నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నితీన్ నబీన్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవడం ఆయన ప్రతిష్టకు పరీక్షగా చెబుతున్నారు. బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత నియోజకవర్గంలో గెలిచి తన సత్తా నిరూపించుకోవాల్సివుందని అంటున్నారు. మరోవైపు బీజేపీ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరికి కూడా ఈ ఎన్నిక ఒక సవాల్ గా చెబుతున్నారు. ఇదే సమయంలో జనసురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ రాజకీయ భవిష్యత్తుగా ఈ ఎన్నిక మరో అవకాశంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇలా దేశవ్యాప్తంగా పేరున్న ముగ్గురు నేతలకు బాంకీపూర్ ఉప ఎన్నిక విషమ పరీక్షగా నిలవడమే హాట్ టాపిక్ అవుతోంది. బీజేపీ అభ్యర్థిని మార్చడమే కాకుండా ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని ప్రశాంత్ కిషోర్ ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఆయన తన శక్తియుక్తులు అన్నీ ప్రయోగిస్తున్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను గెలిపించానని చెప్పుకున్న ప్రశాంత్ కిషోర్ సొంత రాష్ట్రంలో చతికిల పడటంపై

గతంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. సంస్థాగత బలం లేక ఆ ఎన్నికల్లో ఓడిపోయారని సరిపెట్టుకున్నా, ఇప్పుడు ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో నెగ్గలేకపోతే ఆయన వృత్తి జీవితం కూడా ఒడిదుడుకులు ఎదుర్కొనే అవకాశం ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో బాంకీపూర్ ఉప ఎన్నిక ప్రముఖ నేతలకు టెన్షన్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జాతీయ గీతమే ముందు ..కేంద్రం గైడ్ లైన్స్ !

**హైదరాబాద్ పెన్ పవర్:** జాతీయ గీతం మనకు ఉంది రాష్ట్ర గీతం కూడా ఉంటుంది. అయితే ఈ రెండింటిలో ఏది ముందు అన్న చర్చ వస్తోంది. దానికి కొన్ని రాష్ట్రాలలో అనుసరించే విధానం బట్టి. ముఖ్యంగా తమిళనాడు విషయం తీసుకుంటే వారు అసెంబ్లీ సమావేశాలలో అయినా ప్రభుత్వ అధికార కార్యక్రమాలలో అయినా ముందు రాష్ట్ర గీతం ఆలపించిన మీదటనే జాతీయ గీతం అని అమలు చేస్తున్నారు. డీఎంకే అధికారంలో ఉన్నపుడు ఈ విధంగానే చేస్తే వరసగా రెండు బడ్జెట్ సెషన్లను ఆనాడు గవర్నర్ గా ఉన్న రవి బాయ్ కాట్ చేసి వెళ్ళిన సందర్భం ఉంది. ఇక విజయ్ సీఎం అయిన తరువాత ప్రమాణం సందర్భంగా జాతీయ గీతం ముందు ఆలపించారు. తరువాత రాష్ట్ర గీతం ఆలపించారు. దాంతో దాని మీద విపక్షాలు విమర్శలు గుప్పించాయి. అయితే ఏది ముందు ఏది తరువాత అన్న దాని మీద ఫలానాదే తప్పనిసరి అని గైడ్ లైన్స్ లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఉత్పన్నం అవుతోంది అని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం మార్గదర్శకాలు తాజాగా విడుదల చేసింది.




**ఇది తప్పనిసరి అంటూ :**

ఇక దేశంలోని రాష్ట్రాలు ప్రభుత్వ కార్యక్రమాలలో గీతాల ఆలాపన క్రమాన్ని కేంద్రం సూచించింది. ముందు జాతీయ గీతంగా జనగణమన ఆలపించాలని ఆ తరువాత జాతీయ గేయం అయిన వందేమాతరం ఆలపించాలని రాష్ట్ర గీతం ఆ తరువాత వరసలో ఉండాలని దిశానిర్దేశం చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటిని కేంద్రం హోం మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడిన పంపించింది. ప్రతీ అధికార కార్యక్రమాలలో జాతీయ చిహ్నాలు వాటి గౌరవాన్ని కాపాడడం ఏకరూపతను పాటించడం కొసం ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరింది. ఈ ఉత్తర్వులలో ఇప్పటికే ఉన్న ఆదేశాలని కూడా మరోసారి రిపీట్ చేస్తూ తాజాగా గైడ్ లైన్స్ విడుదల చేసింది.

**నిబంధనలు ఈ విధంగానే :**

ఇక జాతీయ గీతం ఆలపించే సందర్భంలో ప్రేక్షకులు తప్పనిసరిగా లేచి నిలబడి అటెన్షన్ లో ఉండాలని పేర్కొంది. అదే న్యూస్ రీల్స్ లేదా డాక్యుమెంట్ల ప్రదర్శన సమయంలో జాతీయ గీతం వస్తే అపుడు నిలబడాల్సిన అవసరం లేదని కానీ నిశ్శబ్దం పాటించాలని సూచించింది. ఇది ఎప్పటి నుంచో నిబంధనలుగా ఉన్నా కూడా మరో మారు గుర్తు చేస్తూ గైడ్ లైన్స్ ని తాజాగా పేర్కొంటున్నట్లుగా కేంద్ర హోం శాఖ వెల్లడించింది. ఇక ఈ గైడ్ లైన్స్ ప్రకారం తప్పనిసరిగా ముందు రాష్ట్రగీతం కూడా ఆలపించాల్సి వస్తే అపుడు వందేమాతరం ఆలపించాలని జనగణమన కూడా పూర్తిగా ఆలపించాలని ఈ రెండూ అయ్యాకనే రాష్ట్ర గీతం ఆలపించాలని పేర్కొంది. జాతీయ గౌరవాన్ని కాపాడడానికే ఈ కచ్చితమైన నిబంధలను అని కేంద్ర హోం శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గేయం హోదాను కలిగి ఉండగా, రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమన జాతీయ గీతంగా గుర్తింపు పొందింది.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు.. అమరావతి రైతులకు గుడ్ న్యూస్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ అమలు చేయాలని నిర్ణయించింది. గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలోని గ్రామాల్లో డెట్ వేవర్ స్కీమ్‌కు ఆమోదంతెలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు రుణమాఫీ అమలు అధికారాలు మంజూరు చేసింది. 2026 జనవరి 6 నాటికి ఉన్న వ్యవసాయ రుణాలకు రుణ మాఫీ వర్తించనుంది. అమరావతి రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**రెండోదశ ల్యాండ్ పూలింగ్ లో...**

అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగ్ రైతులకు యాన్యుటీ పెంపుదలకు కూడా ఏపీ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మెట్ట, జరీబు భూములకు పది వేల రూపాయల చొప్పున యాన్యుటీ పెంచాలని నిర్ణయించింది. మెట్ట భూములు ఎకరాకు ముప్పయి వేల రూపాయల నుంచి నలభై వేల రూపాయలకు పెంచింది. జరీబు భూములు ఎకరాకు యాభై వేల రూపాయల నుంచి అరవై వేల రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో అమరావతి కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించినట్లయింది. ప్రభుత్వం నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో రాజధానిలో అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ కింద భూమి ఇచ్చిన రైతులకు ఊరట కల్పించినట్లయింది. 2024 జూన్ 12 తర్వాత ఒప్పందం చేసుకున్న రైతులకు మాత్రమే ఇది వర్తించనుంది

**భారీ ఊరట కల్పించడంతో...**

పదేళ్లపాటు యాన్యుటీ చెల్లింపులు జరుగుతాయని చెప్పింది. సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలు చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.1,122.86 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. మున్సిపల్ బాండ్ల ద్వారా రూ.1,010.58 కోట్లు సమీకరించనున్న కూటమి ప్రభుత్వంప్రభుత్వ గ్యారంటీ లేకుండానే బాండ్ జారీ ప్రక్రియను చేపట్టనుంది. ఏపీ సీఆర్‌డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఊరట కల్పించింది. ట్రంక్ రోడ్ల నిర్మాణంలో నివాసాలు కోల్పోయిన వారికి జీవన భృతి రూ.5 వేలు నుంచి రూ.10 వేలకు పెంచింది. 12 నెలలపాటు నెలకు రూ.10 వేలు చొప్పున జీవన భృతి కల్పించాలని నిర్ణయించింది. ఇంటి అద్దెతో కలిపి జీవన భృతి చెల్లింపునకు ఆమోదం తెలిపింది.

# పథకం అందాలంటే చేయాల్సిన పనులివే..లేకుంటే రావు




**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం పథకం కింద అర్హత పై ఏపీ ప్రభుత్వం కొత్త నిబంధనలను విధించింది. పథకం పూర్తి పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లి ఖాతాలో ప్రభుత్వం ఒక విద్యార్థికి పదిహేను వేల రూపాయలను జమ చేస్తుంది. అందులో పాఠశాల నిర్వహణకు రెండు వేల రూపాయలు మినహాయించుకుంటుంది. అయితే తాజాగా విడుదలయిన నిబంధనల మేరకు తల్లికి వందనం పథకం కింద అర్హుల జాబితాను వార్డు సచివాలయాల్లో ప్రచురించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**డబ్బులు పడాలంటే...**

ప్రతి తల్లి బ్యాంకు ఖాతాకు ఆధార్ తో లింకు అవ్వడం తప్పనిసరి. అలాగే కేవైసీని కూడా సమర్పించాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుకు అర్హుల జాబితాను పూర్తి పారదర్శకంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. డబ్బులు రావాలంటే తప్పనిసరిగా తల్లి బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ అయి ఉండాలి. చీూజ× (ఙూఖఽస్ట్రఘ్ఖుతీ ూవవసఱఱఅస్త్ర) పూర్తయి ఉండాలి. ఖ్జ వివరాలు అప్ డేట్ చేసి ఉండాలి. అర్హుల జాబితా త్వరలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వానికి తెలియజేయవచ్చని, అర్హులందరికీ తల్లికి వందనం నిధులు జమ అవుతాయని చెప్పింది.

**ఆందోళన చెందవద్దు...**

తల్లికి వందనం నిధుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులున్నప్పటికీ అందరికీ అందచేస్తామని చెప్పారు. ప్రతి తల్లి ఖాతాలో త్వరలోనే నగదును జమ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. పథకం విషయంలో జరుగుతున్న ప్రచారంపై ఎవరూ నమ్మవద్దని, తమ ప్రభుత్వం అర్హులందరికీ పథకాన్ని వర్తింపచేయాలన్నదే తమ ఉద్దేశ్యమని, అందుకే నిబంధనలను కఠినతరం చేయాలని నిర్ణయించామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసే ప్రతి పైసాకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఇంటిని నిర్మించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. మూడువైపులా రోడ్లు ఉంటే వాస్తు దోషం ఉంటుందా..!



ఇంట్లో ప్రతిది వాస్తు ప్రకారమే ఉండాలి.. అంతేకాదు ఇంటి నిర్మాణంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇంటికి మూడు వైపులా రోడ్లు ఉంటే వాస్తు ప్రకారం దోషం ఉంటుందా.....మొదలగు విషయాల గురించి వాస్తు కన్సల్టెంట్? కాశీనాథుని శ్రీనివాస్? గారు ఏమంటున్నారో చూద్దాం...

**ప్రశ్న: ఇల్లు కట్టుకునేముందు వాస్తు ప్రకారం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

జవాబు: కొత్త ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనుకుంటే వాస్తు దోషాలు లేని స్థలంలోనే కట్టుకోవాలి. నేల కూడా బాగుండాలి. చుట్టుపక్కల ఉన్న ఇళ్లు, నిర్మాణాలు వంటివి కూడా చూసుకోవాలి. ఏవైనా దోషాలున్నాయి అనిపిస్తే నివారణ చర్యలు తీసుకుని, పరిహారం చేసుకుంటే బెటర్ అని వాస్తు కన్సల్టెంట్ కాశీనాథుని శ్రీనివాస్ సూచిస్తున్నారు.

**ప్రశ్న: ఇంటి స్థలానికి మూడు వైపులా వీధులు ఉంటే ఏమైనా వాస్తు దోషం ఉందా?**

జవాబు: ఇంటి చుట్టూ ఎన్ని వీధులు ఉన్నా ఇళ్లు కట్టుకుంటే తప్పులేదు. అయితే రోడ్లు ఏవైపు ఉన్నాయి? ఎటు వైపు ఫేసింగ్? తో ఇల్లు కట్టుకోవాలి? అనేది అన్ని దిక్కులు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని వాస్తు కన్సల్టెంట్ కాశీనాథుని శ్రీనివాస్ చెబుతున్నారు.

# టాయిలెట్ అని ఇంట్లోకి వచ్చి.. మహిళ ముందు డెలివరీ ఏజెంట్ అసభ్య ప్రదర్శన

- బెంగళూరులో మహిళ ఇంట్లోకి చొరబడ్డ డెలివరీ ఏజెంట్
- అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడిన వైనం
- సోషల్ మీడియా పోస్ట్‌తో స్పందించిన పోలీసులు.. నిందితుడి అరెస్ట్
- వ్యక్తిని తొలగించిన ఫ్లిప్‌కార్ట్.. విచారణకు సహకరిస్తామని వెల్లడి




బెంగళూరులో ఓ మహిళ పట్ల డెలివరీ ఏజెంట్ అసభ్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. టాయిలెట్ వాడుకోవాలనే నెపంతో ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి, ఆమె ముందు అసభ్య ప్రదర్శనకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ తీవ్రంగా స్పందించింది. వివరాల్లోకి వెళితే.. మున్నేకొలాల ప్రాంతంలో నివసించే నిలోఫర్ ఫాతిమా అనే మహిళకు పార్శిల్ ఇచ్చేందుకు ఓ డెలివరీ ఏజెంట్ వచ్చాడు. వాష్‌రూమ్ వాడుకుంటానని పదేపదే అడగ్గా, తాను ఇంట్లో ఒంటరిగా ఉన్నందున అపరిచితులను అనుమతించనని ఆమె సున్నితంగా తిరస్కరించారు. అయినా వినకుండా, అతను చెప్పులు విడిచి బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించాడని బాధితురాలు ఆరోపించారు. అనంతరం వాష్‌రూమ్ నుంచి బయటకు వచ్చి తన ఎదుట అసభ్యంగా ప్రవర్తించాడని, దీంతో తాను తీవ్ర భయాందోళనకు గురయ్యానని సోషల్ మీడియాలో వీడియోతో సహా పోస్ట్ చేశారు. నిలోఫర్ సోషల్ మీడియా పోస్ట్‌ను గమనించిన బెంగళూరు పోలీసులు ఆమెను సంప్రదించి వివరాలు తెలుసుకున్నారు. మారతహళ్లి పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 75, 79, 329(2) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితుడు విజయ్ మల్లికార్జున్ కామత్ (22)ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ఫ్లిప్‌కార్ట్ స్పందిస్తూ, నిందితుడిని తక్షణమే విధుల్లోంచి తొలగించామని, దర్యాప్తునకు అధికారులకు పూర్తిగా సహకరిస్తామని ప్రకటించింది. డెలివరీ భాగస్వాములందరికీ బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ ఉంటుందని, ఇలాంటి ఘటనలు ఆమోదయోగ్యం కావని పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

# 1.7 కోట్లకు పైగా ఐటీఆర్స్ దాఖలు.. ఈ నెలాఖరు వరకు గడువు




న్యూఢిల్లీ: ఆర్థిక సంవత్సరం 2025-26కు గానూ ఇప్పటివరకు 1.7 కోట్లకు పైగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ (ఐటీఆర్) దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ శనివారం ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సంపాదించిన ఆదాయానికి సంబంధించి ఐటీఆర్-1, ఐటీఆర్-2 ఫారమ్‌లను ఫైల్ చేయడానికి జులై 31 చివరి తేదీగా నిర్ణయించారు. శుక్రవారం ఒక్కరోజే 10 లక్షలకు పైగా ఐటీఆర్‌లు దాఖలు కావడం విశేషం.

ఐటీఆర్ 1: చిన్న, మధ్యతరహా పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్-1 (సహజ్) ఫారమ్‌ను ఫైల్ చేయాలి. ఏడాదికి రూ. 50 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు ఈ ఫారమ్‌ను దాఖలు చేయాలి. జీతం లేదా పెన్షన్ ఆదాయం పొందినా, బ్యాంక్ సేవింగ్స్‌పై వడ్డీల ద్వారా ఆదాయం పొందినా, ఒకే ఇంటిపై అద్దెల ద్వారా ఆదాయం పొందినా, ఏడాదికి రూ. 5 వేల లోపు వ్యవసాయ ఆదాయం ఉన్నా ఈ ఫారమ్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది.

ఐటీఆర్-2: వ్యాపారం లేదా వృత్తి ద్వారా కాకుండా, క్యాపిటల్ గెయిన్స్ (పెట్టుబడి లాభాలు), ఇతర వనరుల ద్వారా ఆదాయం పొందే వ్యక్తులు, హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీస్ ఈ ఫారమ్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది. జులై 31 లోపు ఐటీఆర్‌లను పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# పైనాపిల్ దోశె.. లంచ్ లో ముల్లంగి చట్నీ.. ఆరోగ్యంతో కూడా మంచి రుచి కూడా.. ఒక్కసారి తింటే అస్సలు వదిలిపెట్టరు..!



వర్షాకాలం మొదలైంది.. వర్షాలు పడినా పడకపోయినా హెల్దీ ఫుడ్? తినాల్సిందే.. అడప దడపా పడిన వర్షానికి వైరస్ లు విజృంభిస్తాయి. అలాంటప్పుడు కచ్చితంగా మనం బ్రేక్? ఫాస్ట్? దగ్గర నుంచి .. లంచ్?.. డిన్నర్? లో కూడా ఇమ్యూనిటి పవర్? పెంచే పదార్దాలను తినాల్సిందే.. నోటికి కమ్మగా ఉండే పైనాపిల్? దోశె.. ముల్లంగి పచ్చడి తిన్నారంటే.. రుచితో పాటు మంచి ఇమ్యూనిటి పవర్? కూడా వస్తుంది. ఇప్పుడు వాటిని ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!

పైనాపిల్ దోశె చాలా రుచికరమైన, తియ్యగా మరియు పుల్లని రుచులతో కూడిన అల్పాహారం. బియ్యం, పైనాపిల్ ముక్కలు, పచ్చి కొబ్బరి మరియు అటుకులను మెత్తగా రుబ్బి, పులియబెట్టి ఈ దోశెలను తయారుచేస్తారు. ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి.

**పైనాపిల్ దోశె తయారీకి కావలసిన పదార్థాలు**

బియ్యం: ఒకటిన్నర కప్పు
పైనాపిల్ ముక్కలు: ఒకటిన్నర కప్పు (చిన్న ముక్కలుగా కట్ చేసినవి)
పచ్చి కొబ్బరి తురుము: అర కప్పు
అటుకులు: పావు కప్పు
మెంతులు: ఒక టీస్పూన్
ఉప్పు: రుచికి సరిపడా
నూనె లేదా వెన్న: దోశెలు కాల్చడానికి సరిపడ

**పైనాపిల్ దోశె తయారీ విధానం**

ఒక గిన్నెలో బియ్యం, మెంతులు, అటుకులు వేసి శుభ్రంగా కడిగి, 3 నుంచి -4 గంటల పాటు నానబెట్టాలి. ఆతరువాత నానబెట్టిన మిశ్రమాన్ని మెత్తగా మిక్సీ పట్టాలి. దానితో పాటు పైనాపిల్ ముక్కలు, పచ్చి కొబ్బరి వేసి కొద్దిగా నీళ్లు పోస్తూ దోశె పిండిలా మెత్తగా రుబ్బుకోవాలి. తరువాత ఈ పిండిని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, తగినంత ఉప్పు కలపాలి. పిండిని 2 నుండి 3 గంటల పాటు వెచ్చని ప్రదేశంలో ఉంచి పులియనివ్వాలి.

ఇప్పుడు స్టవ్ వెలిగించి, పెనం వేడి చేయాలి. పెనం మీద కొద్దిగా నూనె రాసి, గరిటెడు పిండిని పోసి మందంగా (దోశెలా) పల్చగా వత్తుకోవాలి.దోశె చుట్టూ కొద్దిగా వెన్న లేదా నూనె వేసి, దోరగా కాలేంత వరకు మీడియం మంటపై రెండు వైపులా కాల్చుకోవాలి.ఈ పైనాపిల్ దోశెలు కొబ్బరి చట్నీతో తింటే చాలా బాగుంటాయి

**ముల్లంగి చట్నీ తయారీకి కావలసినవి**

ముల్లంగి: ఒకటి
నూనె: పావు కప్పు
ధనియాలు: ఒక టేబుల్ స్పూన్
జీలకర్ర: ఒక టీస్పూన్
పోపుగింజలు (ఆవాలు, జీలకర్ర, మినుప పప్పు, శనగ పప్పు): రెండు టీస్పూన్లు
ఎండు మిరపకాయలు: పది
వెల్లుల్లి రెబ్బలు: ఐదు,
కరివేపాకు: ఒక రెబ్బ
ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది)
పసుపు: ఒక టీస్పూన్
చింతపండు గుజ్జు: ఒక టేబుల్ స్పూన్
ఉప్పు: తగినంత

**ముల్లంగి చట్నీ తయారీ విధానం**

ముందుగా ముల్లంగి తొక్కతీసి చిన్నచిన్న ముక్కలుగా తరగాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నూనెవేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు వేసి రెండు నిమిషాలు సన్నని మంటపై వేయించి తీయాలి. అదే పాన్‌లో మరో టేబుల్ స్పూన్ నూనెవేసి ముల్లంగి ముక్కలను జోడించి సన్నని మంటపై వేయించాలి.

వాసనపోయేలా వేగాక.. అర టీస్పూన్ పసుపు వేసి బాగా కలిపి దించేయాలి. ముందుగా వేయించుకున్న మిరపకాయల మిశ్రమం, తగినంత ఉప్పు, చింతపండు గుజ్జు మెత్తగా గ్రైండ్ చేశాక.. ముల్లంగి ముక్కలు కూడా వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. దీనికి పోపు పెడితే.. ముల్లంగి పచ్చడి రడీ.. దీనిని వేడి వేడి అన్నంలో కొద్దిగా నూనె వేసుకొని తింటే చాలా టేస్ట్?గా ఉంటుంది.

# షిఫ్ట్ ఏదైనా ఫిట్‌నెస్‌లో నో చేంజ్!





హైటెక్ సిటీలో కొత్తగా నైట్ సైక్లింగ్ ట్రెండ్ నడుస్తోంది. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ఇప్పుడు ఈ ట్రెండ్ బాగా ఫాలో అవుతున్నారు టెకీలు. షిఫ్ట్‌లు మారినా.. ఫిట్‌నెస్‌మెయింటెయిన్ చేయొచ్చు అంటున్నారు వాళ్లు. ఏ టైమ్ అయినా సరే.. సైక్లింగ్ చేయకుండా ఇంటికెళ్లరు అని నిర్వాహకులు చెప్తున్నారు.

రాత్రిపూట ట్రాఫిక్ తక్కువగా ఉండటం, ఆహ్లాదకరమైన వాతావరణం వల్ల చాలామంది సైక్లింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పక్కన నార్సింగి దగ్గర ఉన్న సోలార్- కవర్డ్ సైక్లింగ్ ట్రాక్, హుస్సేన్ సాగర్ నెక్లెస్ రోడ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రోడ్లు సైక్లింగ్ చేయడానికి అనువుగా ఉన్నాయి. కొన్ని సైక్లింగ్ గ్రూపులు ఐటీ ఉద్యోగుల కోసం గచ్చిబౌలి, హైటెక్ సిటీ ప్రాంతాల్లో గైడెడ్ నైట్ రైడ్స్ ఈవెంట్లు నిర్వహిస్తున్నాయి. దేశంలోనే మొట్టమొదటి అతిపెద్ద నార్సింగి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సౌర విద్యుత్ పైకప్పు సైక్లింగ్ ట్రాక్ 23 కిలో మీటర్ల పొడవు ఉంటుంది. ఈ ట్రాక్ పక్కనే స్మార్ట్ బైక్ స్టేషన్.. 24/7 అందుబాటులో ఉంటుంది. సైక్లింగ్ చేసే వాళ్లు తమ ఫోన్లలో ఉన్న స్మార్ట్ బైక్ యాప్?లో సాధారణ పెడల్ సైకిళ్లు, ఎలక్ట్రిక్ సైకిల్, ఎలక్ట్రిక్ ఈ-- బైక్?లను బుక్ చేసుకోగానే బైక్ స్టేషన్?లో సైకిల్ స్మార్ట్ బైక్ తాళాలు ఆటోమెటిక్?గా తెరుచుకుంటాయి. ఐటీ ఉద్యోగులు రాత్రివేళ సైకిళ్లతో నార్సింగ్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్?పై గ్రూప్ రైడింగ్ చేస్తూ కనిపిస్తారు. పెడల్ సైకిల్‌కు గంటకు రూ.80, ఈ--- బైక్?కు రూ.100, అరగంటకు 59 రూపాయలు చార్జీలు ఉన్నాయి. "ఐటీ ఉద్యోగులు డే, నైట్? ఏ షిఫ్ట్?లో పనిచేసిన వాళ్లైనా.. ఆఫీస్? అయిపోయాక ఇంటికి వెళ్లే ముందు కాసేపు గ్రూప్ సైక్లింగ్ చేయడం వాళ్లకు అలవాటైపోయింద"ని స్మార్ట్ బైక్ స్టేషన్ జీఎం మామిడి శ్రవణ్ కుమార్ చెప్పారు."కంప్యూటర్ల ముందు గంటల తరబడి పనిచేసిన వాళ్లు శారీరక, మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి సైక్లింగ్ బెస్ట్? రిలాక్సేషన్?గా ఫీలవుతున్నారు. సైక్లింగ్ చేయడం వల్ల వ్యాయామంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుంద"ని సీనియర్ టెక్కీ బొజెండ్ల నరేష్ బాబు చెప్పారు.

**విస్తరిస్తున్న సైక్లింగ్ సవారీ**

సిటీలో వేగంగా విస్తరిస్తున్న సైక్లింగ్ కమ్యూనిటీతో వివిధ క్లబ్?లలో సభ్యుల సంఖ్య పదివేల మందికి పైగా పెరిగిందని హైదరాబాద్ బైసైకిల్ మేయర్ సంతాన సెల్వన్ చెప్పారు. హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్, బైక్ హాలిక్స్, హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్, హైదరాబాద్ రైడర్స్ క్రూ, హ్యాపీ హైదరాబాద్, సికింద్రాబాద్ సైక్లిస్ట్ గ్రూపులే కాకుండా నార్త్ స్పిన్నర్స్, సౌత్ స్పిన్నర్స్, ఈస్ట్ స్పిన్నర్స్, వెస్ట్ స్పిన్నర్స్ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, వివిధ ఐటీ కంపెనీల ఉద్యోగులు పలు సైక్లింగ్ అసోసియేషన్లను ఏర్పాటుచేసుకుని రైడింగ్?లు చేస్తున్నారు. ఈ గ్రూపులతో సైక్లిస్టల మధ్య స్నేహ సంబంధాలు పెరుగుతున్నాయని బైక్ హాలిక్స్ ప్రతినిధి రవి సాంబారి చెప్పారు.నార్సింగి, అప్పాజంక్షన్, నానక్ రాంగూడ, కొల్లూరు, గచ్చిబౌలి, నెక్లెస్ రోడ్డు, నగర శివారు ప్రాంతాల్లో సైక్లిస్టలతో పిక్నిక్ పాయింట్లుగా మారాయి. బర్త్ డేలు, మ్యారేజ్ డేలు, ఇతర ఫెస్టివల్స్‌ను సైక్లిస్టలు సోలార్ సైక్లింగ్ ట్రాక్ దగ్గరే జరుపుకుంటున్నారు. పాలపిట్ట సైకిల్ పార్క్, గచ్చిబౌలి బయోడైవర్సిటీ పార్క్‌ల్లో హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్ సైకిల్ రైడ్స్ నిర్వహిస్తోంది. భవిష్యత్‌లో నెహ్రూ జూపార్క్‌లోనూ సైక్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు బైసైక్లింగ్ క్లబ్ నిర్వాహకులు చెప్పారు. మరికొన్ని ప్రధాన మార్గాల్లో సైకిల్ ట్రాక్?లను నిర్మాణానికి హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ ప్లాన్ డిజైన్ చేసిందని సైక్లింగ్ యాక్టివిస్ట్‌లు రవి సాంబారి, ప్రియా లంగోటే చెప్పారు.

**జిల్లాల్లో కూడా..**

సైక్లింగ్ యాక్టివిటీస్ వరంగల్, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్, సిద్ధిపేట జిల్లాలకు విస్తరించాయి. హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ సిటీలోని అతిపెద్ద స్వచ్ఛంద సైక్లింగ్ సంఘాల్లో ఒకటి. దీన్ని 2017లో రవీందర్ నందనూరి స్థాపించారు. లక్షమంది సైక్లిస్టులను తయారుచేయడం ద్వారా హైదరాబాద్‌ను సైక్లింగ్ రాజధానిగా మార్చడం లక్ష్యంగా హెచ్?సీజీ ప్రోగ్రామ్స్? చేస్తోంది. ఈ గ్రూపు సైక్లిస్ట్?ల కోసం రోజువారీ, వారాంతపు, ఎండ్యూరెన్స్ రైడ్‌లు, శిక్షణా తరగతులు, సైక్లింగ్ చాలెంజ్‌లు, సోషల్ రైడ్‌లను నిర్వహిస్తున్నారు. ఈ గ్రూపు స్కూల్? పిల్లల కోసం షూ డొనేషన్, రోడ్డు భద్రతపై అవేర్?నెస్?, ఎకోఫ్రెండ్లీ ట్రాన్స్?పోర్ట్?ను ప్రోత్సహించే ప్రోగ్రామ్?లు చేస్తోంది. అంతేకాదు.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా 3,780 కిలో మీటర్ల దూరం కే2కే-- 2017, కే2కే సెకండ్ ఎడిషన్ -- 2021, కే2కే -- 2023 హ్యాట్రిక్ ఎడిషన్?లను హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ చేపట్టింది. ఈ గ్రూప్ 2020లో మనదేశంలో మొట్టమొదటి సైక్లింగ్ లీగ్‌ను స్టార్ట్? చేసింది. హాఫ్ ఎవరెస్టింగ్, యాన్యువల్? ఎలివేషన్ చాలెంజ్‌లు వంటి ఎండ్యూరెన్స్ ఈవెంట్‌లను నిర్వహించింది.

గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో పేద విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఫౌండర్ రవీందర్ నందనూరి చెప్పారు. పాఠశాల పేద విద్యార్థులకు వెయ్యి సైకిళ్లను అందించాలనే మిషన్ను తమ గ్రూప్ చేపట్టిందని ఆయన తెలిపారు.

**సైక్లింగ్ ద్వారా ఫిట్‌నెస్**

హైదరాబాద్‌కు చెందిన ఈ2 ట్రైల్స్ కమ్యూనిటీ, ఫిట్‌నెస్, సామాజిక అనుబంధాన్ని మేళవిస్తూ కొత్తగా సైక్లింగ్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. కొత్తగా సైక్లింగ్ ప్రారంభించేవారికోసం గైడెడ్ సైక్లింగ్ రైడ్‌లను నిర్వహిస్తోంది. హైదరాబాద్ సరస్సులు, వారసత్వ ప్రదేశాలు, పార్క్?లు, అంతగా తెలియని మార్గాలను అన్వేషిస్తున్నప్పుడు, అపరిచితులు తరచుగా స్నేహితులుగా మారిపోతారని ఈ 2 ట్రైల్స్ వ్యవస్థాపకులు సంకురాత్రి అశోక్ చెప్పారు. ప్రతి రైడ్‌కు అనుభవజ్ఞులైన రైడ్ లీడర్లు నాయకత్వం వహిస్తారు. ఈ 2 ట్రైల్స్ హోలీ, ఉమెన్స్ డే స్పెషల్, ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డే, రమజాన్ రైడ్, శివరాత్రి సైకిల్ రైడ్స్ నిర్వహిస్తోంది.

**పర్యావరణం పరిరక్షణ..**

పర్యావరణం పరిరక్షణే పరమావధిగా తాము సైక్లింగ్ ఈవెంట్లు నిర్వహిస్తున్నామని హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ కో ఫౌండర్, ఫిట్ ఇండియా తెలంగాణ బైసైకిల్ అంబాసిడర్ రవినేత చెప్పారు. తాను లండన్, దుబాయ్ దేశాల్లో సివిల్ ఇంజినీర్?గా పనిచేస్తున్నపుడు ప్రారంభించిన సైక్లింగ్ హైదరాబాద్ వచ్చాక కొనసాగిస్తున్నానని తెలిపారు. జాతీయ పతాకాలు సైకిల్‌పై పెట్టుకుని చాలా సైకిల్ రైడ్స్ నిర్వహించారు.

**వీకెండ్స్ లో సైక్లింగ్ స్పెషల్ రైడ్స్**

సైక్లింగ్ క్లబ్‌లు 20 నుంచి100 కిలోమీటర్ల వరకు రైడ్‌లు నిర్వహిస్తున్నాయి. మహిళల కోసం ప్రత్యేక రైడ్స్, కుటుంబాలతో కలిసి నిర్వహించే ఈవెంట్లు కూడా మంచి ఆదరణ పొందుతున్నాయి. సోషల్ మీడియాలో సైక్లింగ్ గ్రూపుల ప్రచారం కొత్తవారిని ఆకర్షిస్తోంది. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు ఇలా ఒకరేమిటి పెద్ద సంఖ్యలో సైక్లింగ్ కమ్యూనిటీల్లో చేరి ప్రతివారం సందడి చేస్తున్నారు.

గోల్కొండ, శంకరపల్లి, కొల్లూరు, నల్లగండ్ల, చార్మినార్, కేబీఆర్ పార్కు, లోటస్ పాండ్, ముచ్చింతల్ స్టాట్యూ, శివంపేట, దుర్గం చెరువు, కేబుల్ బ్రిడ్జి ప్రాంతాలకు వీకెండ్స్ సైకిల్ రైడ్స్ చేస్తున్నారని బైక్ హాలిక్స్ ప్రతినిధి మనోజ్ కుమార్ చెప్పారు. సైక్లింగ్ క్లబ్‌లు కేవలం వ్యాయామానికి మాత్రమే కాకుండా కొత్త స్నేహాలు, నెట్‌వర్కింగ్‌కు కూడా వేదికగా మారాయి. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సిటీలో జరిగిన అవగాహన కార్యక్రమాల తర్వాత యూత్?లో సైక్లింగ్‌పై ఆసక్తి మరింత పెరిగిందని క్లబ్ నిర్వాహకులు చెప్తున్నారు.

# 175/175.. పవన్ సరికొత్త వ్యూహం!



జనసేన పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే వ్యూహానికి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా పార్టీని పోలింగు బూతు స్థాయిలో బలపేతం చేయాలనే నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. 2014లో పార్టీ ప్రారంభించిన నుంచి జనసేనాని సెంట్రిక్ గానే పార్టీ కార్యకలాపాలు నడిచాయి. మధ్యలో కొందరు కార్యకర్తలు పార్టీలో చేరిన క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణపై ఇప్పటివరకు ఫోకస్ చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి ఆదరణ ఉన్నప్పటికీ పోలింగు బూతు స్థాయిలో ఓటర్లను సమన్వయం చేసే కేడర్ లేక జనసేన బలం కొంతవరకే పరిమితం అన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జనసేన పార్టీకి పోలింగు బూతు లెవల్ లో కమిటీలు వేయాలని పవన్ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో వాటా పొందుతోంది. స్థానిక ఎన్నికల్లో కూడా జనసేనకు ప్రాతినిధ్యం పెరగాలని, క్షేత్రస్థాయి కార్యకర్తలకు స్థానికంగా గౌరవం దక్కాలంటే స్థానిక ఎన్నికల్లో గెలవడం అత్యావసరమని జనసేనాని భావిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇటీవల పార్టీలో చేరికల కమిటీని నియమించడంతోపాటు పార్టీలో తొలి నుంచి కష్టపడిన కార్యకర్తలను గుర్తించేందుకు మరో కమిటీని నియమించారు.

ఈ విధంగా పార్టీని బలోపేతం చేయడానికి పవన్ దశలవారీగా చర్యలు తీసుకుంటుండటం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది. జనసేన పార్టీ స్థాపించి ఇప్పటికి 12 ఏళ్లు అవుతోంది. ఈ పుష్కర కాలంలో పార్టీ విస్తరణపై పవన్ ఎప్పుడు ఇంతలా దృష్టి పెట్టలేదని అంటున్నారు. దీంతో వచ్చే మూడు నెలలో జనసేన పార్టీ భవిష్యత్తు కీలక మలుపు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇంకా మరో మూడేళ్లు పదవీ కాలం ఉండటం, స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండే అంచనాలు వ్యక్తమవుతుండటంతో జనసేనాని వ్యూహం సత్ఫలితాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో జనసేన కేడర్ లో జోష్ కనిపిస్తోంది. అదే సమయంలో ఇతర పార్టీల నుంచి పదవుల ఆశతో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు జనసేనలో చేరే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తంగా జనసేనాని వ్యూహానికి తగినట్లు పార్టీని రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. స్థానిక ఎన్నికల లోగా 175 నియోజకవర్గాల్లోనూ బూత్ కమిటీలు నియమించాలనే లక్ష్యంతో జనసేన నేతలు పావులు కదుపుతున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఈ బూతు కమిటీలే పార్టీకి కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ పరిణామం ఒక విధంగా విపక్షంతోపాటు కూటమిలోని ప్రధాన పార్టీలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితులు సూచిస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు.

# విశాఖలో భూప్రకంపనలు.. అతి చేస్తున్న మీడియా



ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బంగాళాఖాతంలో సంభవించిన ఈ భూకంపం ప్రభావం విశాఖపట్నంతో పాటు కాకినాడ నుంచి విజయనగరం వరకు పలు ప్రాంతాల్లో స్వల్పంగా కనిపించింది. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ రిపోర్ట్ ప్రకారం.., ఆదివారం తెల్లవారుజామున 5:05 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 4.5 తీవ్రతతో ఈ భూకంపం సంభవించింది. కాకినాడ తీరానికి దాదాపు 225 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున దీని కేంద్రం ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ భూప్రకంపనలు చాలా స్వల్పంగా ఉండటంతో ఎటువంటి ప్రాణనష్టం గానీ.. ఆస్తి నష్టం గానీ సంభవించలేదు. తెల్లవారుజామున 5 గంటల సమయం కావడంతో అత్యధిక శాతం మంది ప్రజలు గాఢ నిద్రలో ఉండటం వల్ల అసలు భూప్రకంపనలు వచ్చాయనే విషయమే చాలామందికి తెలియలేదు. మేల్కొని ఉన్న కొద్దిమంది మాత్రమే స్వల్పంగా భూమి కంపించినట్లు గుర్తించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. భయపడాల్సిన పరిస్థితి అస్సలు లేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. అయినా ఈ చిన్న విషయాన్ని కొందరు సామాజిక మాధ్యమాల్లో, వార్తల్లో పెద్దదిగా చూపే ప్రయత్నం చేశారు. వాస్తవం ఇలా ఉంటే కొన్ని మీడియా సంస్థలు మాత్రం వ్యూస్, టీఆర్పీ రేటింగుల కోసం ఈ ఘటనపై తీవ్రంగా -అతి- చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. --వైజాగ్ లో భారీ భూకంపం-- అంటూ దారుణమైన, భయానకమైన హెడ్డింగులతో లైవ్ ప్రోగ్రామ్‌లు, తప్పుడు థంబ్‌నైల్స్ పెట్టి సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానెళ్లలో హల్చల్ చేయడం స్థానిక ప్రజలకు అస్సలు నచ్చడం లేదు. వాస్తవ తీవ్రతను దాచిపెట్టి... కేవలం క్లిక్ బైట్స్-విజిబిలిటీ పెంచుకోవాలనే కొన్ని మీడియా ఛానెళ్ల మూర్ఖత్వాన్ని నెటిజన్లు, విశ్లేషకులు తప్పుపడుతున్నారు.ఇలా మీడియా అతి చేయడం విశాఖ విషయంలో ఇదే మొదటిసారి కాదు. ఇటీవల పరవాడ పరిసరాల్లోని ఫార్మా కంపెనీలలో జరిగిన కొన్ని చిన్నపాటి, చెదురుముదురు ప్రమాదాలపైనా కొన్ని మీడియా సంస్థలు ఇలాగే ఘోరమైన హెడ్డింగులు పెట్టి టీఆర్పీ గేమ్స్ ఆడటానికి ప్రయత్నించాయి. పరిశ్రమల్లో జరిగిన చిన్న సాంకేతిక లోపాలను కూడా నగరానికేదో ముప్పు ముంచుకొచ్చినట్లు కలరింగ్ ఇస్తూ వార్తలు ప్రసారం చేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పకుండా అబద్ధపు హైప్ క్రియేట్ చేయడం బాధ్యతారాహిత్యమే అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి విపత్తులు లేదా ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వారికి ధైర్యం చెప్పడం మీడియా ప్రాథమిక బాధ్యత. అంతేకాని చిన్నపాటి స్వల్ప ప్రకంపనలను కూడా భారీ భూకంపాలుగా చిత్రీకరించి సమాజంలో అనవసర భయాందోళనలు సృష్టించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేస్తూ..బాధ్యతాయుతమైన జర్నలిజం వైపు మీడియా అడుగులు వేయాలని..రేటింగుల పిచ్చిని పక్కనపెట్టి వాస్తవాలను మాత్రమే ప్రజల ముందుంచాలని విశ్లేషకులు హితవు పలుకుతున్నారు.

**భూకంపంపై ప్రజా స్పందన :**

విశాఖపట్నం తీరంలో సంభవించిన స్వల్ప భూప్రకంపనలపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు భిన్నమైన అనుభవాలను, అభిప్రాయాలను షేర్ చేస్తున్నారు. విశాఖ నగరంలోని మద్దిలపాలెం, మధురవాడ, సీతమ్మధార, ఎన్ఏడి, కూర్మన్నపాలెం.. అలాగే విజయనగరం వంటి పరిసర ప్రాంతాల ప్రజలు తెల్లవారుజామున 5:00 నుండి 5:15 గంటల మధ్యలో తమకు ఎదురైన అనుభవాలను లైవ్ చాట్‌లో రాసుకొచ్చారు. కొందరు నిద్రలో ఉన్నప్పుడు వింత శబ్దాలు వచ్చాయని.. మరికొందరు బెడ్‌రూమ్‌లోని మంచం, అల్మారా

కొన్ని సెకన్ల పాటు కదిలాయని పేర్కొన్నారు. ఉదయాన్నే పూజ చేసుకుంటున్న సమయంలో లైట్‌గా షేక్ అవ్వడంతో మొదట భ్రమ అనుకున్నామని... కానీ మీడియా లైవ్ చూశాకే అది భూకంపమని తెలిసిందని కొందరు నెటిజన్లు ధృవీకరించారు. ఈ ప్రకంపనలపై కొందరు నెటిజను ఆందోళన వ్యక్తం చేయగా.. మరికొందరు మాత్రం --ఇది చాలా స్వల్ప తీవ్రత కలిగింది..అంతా పిచ్చ లైట్, భయపడాల్సిన పనిలేదు-- అంటూ ధైర్యం చెప్పారు. ఇదే సమయంలో ఈ ప్రకృతి పరిణామాన్ని కొందరు దైవచింతనతో -పాపపుణ్యాలతో ముడిపెడుతూ కామెంట్లు చేయడం గమనార్హం. సమాజంలో పాపాలు పెరిగిపోవడం వల్లే భగవంతుడు ఇలాంటి హెచ్చరికలు ఇస్తున్నాడని... ఇప్పటికైనా మనుషులు మంచితనంతో నడుచుకోవాలని దైవభక్తితో కూడిన హితవులు పలికారు. మొత్తానికి మీడియా చూపిస్తున్న అతితో సంబంధం లేకుండా, నెటిజన్లు తమ స్వంత అనుభవాలను షేర్ చేయడంతో వాస్తవం ఏమిటో అవగతమవుతోంది.

## హార్మూజ్ మళ్లీ మూసివేత.. ప్రపంచానికి చమురు సంక్షోభం.. అట్టుడుకుతున్న పశ్చిమాసియా!

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వైరం ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరినట్లు కనిపిస్తోంది. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని మరోసారి మూసివేస్తున్నట్లు ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. గల్ఫ్ రీజియన్‌లో అమెరికా సైనిక జోక్యం పూర్తిగా ముగిసేవరకు తమ అనుమతి లేకుండా ఏ ఒక్క నౌకను కూడా ఈ మార్గం గుండా వెళ్లనిచ్చేది లేదని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తెగేసి చెప్పింది. ఇరాన్ తీసుకున్న ఈ దూకుడు నిర్ణయంతో అంతర్జాతీయంగా ఒక్కసారిగా ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఉద్రిక్తతలకు కారణమైన నౌకపై కాల్పుల ఘటన**

ఇరాన్ ఈ అధికారిక ప్రకటన చేయడానికి కొద్ది గంటల ముందే గల్ఫ్ తీరంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సైప్రస్ జెండాతో ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య నౌక, తమ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ అనధికారిక మార్గంలో ప్రయాణించిందని ఇరాన్ ఆరోపించింది. దీనిపై స్పందించిన ఇరాన్ బలగాలు సదరు నౌకపై కాల్పులు జరిపాయి. ఈ ఘోర దాడిలో నౌకలోని ఓ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. ఈ ఘటనపై అమెరికా రక్షణ మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇరాన్ అనాగరిక చర్యలను ఎంతమాత్రం సహించబోమని, దీనికి ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**అమెరికా మూడో విడత దాడులు.. 140 లక్ష్యాలు ధ్వంసం!**

రక్షణ మంత్రి హెచ్చరించిన కొద్ది సేపటికే అమెరికా రంగంలోకి దిగింది. ఇరాన్‌పై వరుసగా మూడో విడత భారీ వైమానిక దాడులను ప్రారంభించింది. ఈసారి అమెరికా సైన్యం ముఖ్యంగా హార్మూజ్ తీర ప్రాంతాలు, అలాగే ఇరాన్ వ్యూహాత్మక ప్రాంతమైన బుషెహర్



ప్రావిన్స్‌ను టార్గెట్ చేసింది. ఇరాన్‌కు చెందిన దాదాపు 140 సైనిక, వ్యూహాత్మక లక్ష్యాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అమెరికా వైమానిక దాడుల వల్ల తమ సైనిక స్థావరాలతో పాటు పలు కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా అంగీకరించింది.

**అమెరికా బేస్‌లపై ఇరాన్ ప్రతీకార డ్రోన్ దాడులు**

అమెరికా దాడులకు ఇరాన్ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. గల్ఫ్ దేశాలలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లలోని అమెరికా మిలిటరీ క్యాంపులను తాము విజయవంతంగా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఖతార్‌లోని అతిపెద్ద అమెరికా సైనిక స్థావరం 'అల్ ఉదైద్ ఎయిర్ బేస్' లోని కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను తాము నాశనం చేశామని ఇరాన్ ప్రకటించింది. దీనితో పాటు జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్ బేస్‌పైన కూడా దాడులు చేసినట్లు పేర్కొంది. అయితే ఈ దాడుల తీవ్రతపై అమెరికా గానీ, ఖతార్ గానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

**భారత్‌కు పెరగనున్న ముప్పు?**

ఇరాన్ కేవలం సైనిక స్థావరాలనే కాకుండా, ఒమన్‌లోని వ్యూహాత్మక దుఖ్మ్ ఓడరేవు పై కూడా దాడులు జరిపినట్లు ప్రకటించడం ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. ఈ పోర్టు భారత్ సహా ఆసియాలోని అనేక దేశాలకు చమురు సరఫరా చేయడంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఇక్కడ ఉద్రిక్తతలు పెరిగితే భారత్‌కు ఇంధన సరఫరా కష్టతరంగా మారే ప్రమాదం ఉంది.

**గ్లోబల్ ఎకానమీపై ప్రభావం ఎంత?**

ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురులో దాదాపు ఐదో వంతు 20% కేవలం ఈ హార్మూజ్ జలసంధి గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇరాన్ గనుక ఈ మార్గాన్ని దీర్ఘకాలం పాటు మూసివేస్తే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు రికార్డు స్థాయికి చేరతాయి. షిప్పింగ్ కంపెనీలకు రవాణా వ్యయం, ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారీగా పెరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక మాంద్యానికి దారితీసే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఈ యుద్ధ వాతావరణం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా.. ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను ఏ తీరానికి చేరుస్తుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఇరాన్ సీక్రెట్ మిషన్ లీక్? ప్రపంచానికి డేంజర్ బెల్




మధ్యప్రాచ్యంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు మరో కొత్త మలుపు తిరిగాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల తర్వాత ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించినా.. తెరవెనుక మాత్రం సంచలన వ్యూహాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఇరాన్ నిశ్శబ్దంగా తన సైనిక, అణు సంబంధిత మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను ప్రారంభించిందా? అనే ప్రశ్న ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఉపగ్రహ చిత్రాలు ఇరాన్‌లోని కొన్ని అత్యంత రహస్య ప్రాంతాల్లో భారీగా పెరిగిన అనుమానాస్పద కదలికలను బట్టబయలు చేశాయి.

**పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో ఏం జరుగుతోంది?**

ఈ తాజా వివాదంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన ప్రాంతం పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్. గతంలో పశ్చిమ దేశాల నిఘా సంస్థలు ఈ ప్రాంతాన్ని ఇరాన్ అణ్వాయుధ పరిశోధనలకు కేంద్రంగా గుర్తించాయి. ఇటీవల జరిగిన దాడుల్లో ఇక్కడి కొన్ని విభాగాలు దెబ్బతిన్నాయి. అయితే తాజా శాటిలైట్ చిత్రాల ప్రకారం దెబ్బతిన్న సైనిక నిర్మాణాలను వేగంగా నిర్మాణం చేస్తున్నారు. భారీ యంత్రాలతో నేలను సమతలీకరిస్తూ కొత్త నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మిలిటరీ కాంప్లెక్స్ పరిసరాల్లో రాత్రింబవళ్లు వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఈ పరిణామాలు చూస్తుంటే ఇరాన్ తన వ్యూహాత్మక సైనిక సదుపాయాలను తిరిగి పూర్వ స్థితికి తెచ్చేందుకు అత్యంత రహస్యంగా మిషన్ మోడ్‌లో పనిచేస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి.

**క్షిపణి స్థావరాలపై నిఘా వర్గాల కన్ను**

కేవలం పార్చిన్ మాత్రమే కాకుండా, తబ్రీజ్, కెర్మాన్‌షా సమీపంలోని కీలక క్షిపణి, వైమానిక స్థావరాల్లో కూడా పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు అంతర్జాతీయ నిఘా వర్గాలు గుర్తించాయి. ముఖ్యంగా భూగర్భ సైనిక స్థావరాల వద్ద భారీ కార్గో వాహనాల కదలికలు భద్రతా నిపుణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇరాన్‌లోని ప్రధాన అణు కేంద్రాలైన నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ ప్రాంతాల్లో ప్రస్తుతానికి పెద్దఎత్తున పునర్నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ సైనిక స్థావరాల పునరుద్ధరణ వేగం పశ్చిమ దేశాల్లో కలవరం రేపుతోంది.

**అంతర్జాతీయ ఒప్పందాలకు తూట్లు?**

ఈ రహస్య కార్యకలాపాలు గతంలో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అణు అవగాహన ఒప్పంద నిబంధనలపై పెద్ద ప్రశ్న మార్క్‌ను ఉంచుతున్నాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాలను కేవలం శాంతియుత అవసరాలకే పరిమితం చేయాలని, అణ్వాయుధాల తయారీ జోలికి వెళ్లకూడదనేది అంతర్జాతీయ నిబంధన. ఒకవేళ ఇరాన్ ఇప్పుడు గీత దాటి సైనిక బలాన్ని పెంచుకుంటే, అది ఒప్పంద ఉల్లంఘనే అవుతుందని పశ్చిమ దేశాలు గట్టిగా వాదిస్తున్నాయి.

**తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయి?**

ప్రస్తుతానికి ఈ ఆరోపణలపై ఇరాన్ ప్రభుత్వం ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ అమెరికా, యూరప్ దేశాల భద్రతా విశ్లేషకులు ఈ ఉపగ్రహ చిత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భవిష్యత్తులో ఈ రహస్య మిషన్‌కు సంబంధించి మరిన్ని పక్కా ఆధారాలు లభిస్తే.. ఇరాన్‌పై అంతర్జాతీయ సమాజం కొత్త ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం ఉంది. దౌత్యపరమైన ఒత్తిళ్లు పెంచి ఇరాన్‌ను ప్రపంచ దేశాల ముందు ఒంటరిని చేసే వ్యూహాన్ని రచిస్తున్నారు.ఒకవైపు శాంతి చర్చలు నడుస్తున్నట్లు కనిపిస్తున్నా, మరోవైపు భూగర్భంలో జరుగుతున్న సైనిక ఏర్పాట్లు మధ్యప్రాచ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ ఉపగ్రహ చిత్రాల వెనుక ఉన్న అసలు నిజాన్ని తేల్చడానికి ప్రపంచ దేశాలు ఇప్పుడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

# ఫిన్‌లాండ్‌లో హైదరాబాద్ విద్యార్థి మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం కేసు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. ఫిన్‌లాండ్‌లో అనుమానాస్పద స్థితిలో కనిపించకుండా పోయిన వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి కేసులో అక్కడి పోలీసులు కీలక ప్రకటన చేశారు. అయితే పోలీసుల వాదనను మణిదీప్ కుటుంబ సభ్యులు పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. తమ కుమారుడి అదృశ్యం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందంటూ వారు సంచలన ఆరోపణలు చేస్తున్నారు.

**అసలేం జరిగింది?**

హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి ఇంజినీరింగ్ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఫిన్‌లాండ్ వెళ్లారు. అయితే ఈ ఏడాది మే 5న ఆయన అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమయ్యారు. ఆ రోజు నుంచి మణిదీప్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో తాజాగా ఫిన్‌లాండ్ పోలీసుల నుండి మణిదీప్ తల్లిదండ్రులకు ఒక ఈమెయిల్ వచ్చింది. సముద్రతీరంలో ఒక మృతదేహం లభ్యమైందని, బయోమెట్రిక్ పరీక్షల ఆధారంగా అది మణిదీప్‌రెడ్డిదేనని పోలీసులు ఆ ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ఆధారాలుగా మృతదేహం వద్ద దొరికిన కొన్ని వ్యక్తిగత కార్డుల ఫోటోలను కూడా జత చేశారు.

**65 రోజుల తర్వాత ఎలా దొరుకుతుంది? తల్లిదండ్రుల తీవ్ర అనుమానాలు**

ఫిన్‌లాండ్ పోలీసుల ఈ ప్రకటనను మణిదీప్ తండ్రి ముత్యంరెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీసుల ఇమెయిల్‌పై ఆయన స్పందిస్తూ పలు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. మే 5న అదృశ్యమైన తమ కుమారుడి మృతదేహం, దాదాపు 65 రోజుల తర్వాత సముద్రతీరంలో ఎలా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. అంత కాలం నీటిలో ఉంటే మృతదేహం గుర్తుపట్టేలా ఎలా ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్‌లోని చట్టాల ప్రకారం నిర్దిష్ట గడువులోగా కేసులను క్లోజ్ చేయాల్సి ఉంటుందని, ఆ నిబంధనల వల్లే పోలీసులు వేరే ఎవరిదో మృతదేహాన్ని తమ కుమారుడిదిగా చూపిస్తూ కేసును త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమ కుమారుడి కోసం తాము స్వయంగా ఫిన్‌లాండ్ వెళ్దామనుకుంటే అక్కడి ప్రభుత్వం తమకు వీసా మంజూరు చేయలేదని ముత్యంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్‌కు చెందిన ఒక వ్యక్తిపై తమకు గట్టి అనుమానాలు ఉన్నాయని, ఆ విషయాన్ని పోలీసులకు చెప్పినా వారు సరిగ్గా దర్యాప్తు చేయలేదని స్పష్టం చేశారు.

**భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి**

“మా అబ్బాయి ఆచూకీ కోసం ఇప్పటికే మేము భారతదేశంలో హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశాం. ఈ వ్యవహారంలో భారత ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఫిన్‌లాండ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి స్థాయి నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా చూడాలి” అని ముత్యంరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకున్నారు.

# హైబీపీ ఎంత ఉందో లెక్కించాలంటే ఒక్కసారి రీడింగ్ సరిపోదు.. మరి ఏం చేయాలి..?

రక్తపోటు (హైబీపీ) గుండె జబ్బులకు ప్రధాన ప్రమాద కారకాలలో ఒకటి. అయినప్పటికీ చాలామంది సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్ష చేయించుకునే సమయంలో మాత్రమే రక్తపోటును పరీక్షించుకుంటారు. అయితే ఒక్కసారి తీసిన బీపీ రీడింగ్‌పై మాత్రమే ఆధారపడటం సరైన నిర్ణయం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రక్తపోటు అసలు స్థాయిని తెలుసుకోవాలంటే క్రమం తప్పకుండా కొలవడం అవసరమని సూచిస్తున్నారు. ఆసుపత్రి లేదా వైద్యుల క్లినిక్‌లో కొలిచే రక్తపోటు కొన్నిసార్లు వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించదు. దీనికి ప్రధాన కారణం వైట్ కోట్ సిండ్రోమ్. కొంతమంది ఆసుపత్రి వాతావరణంలో ఆందోళన, భయం లేదా ఒత్తిడికి గురవుతారు. ఈ మానసిక ఒత్తిడి కారణంగా తాత్కాలికంగా రక్తపోటు పెరిగి, సాధారణం కంటే ఎక్కువ రీడింగ్ నమోదయ్యే అవకాశం ఉంటుంది.




### ఇలా చేయాలి..

ఈ కారణంగా సంవత్సరానికి ఒకసారి తీసిన ఒక్క రీడింగ్ ఆధారంగా ఆరోగ్య నిర్ణయాలు తీసుకోవడం కంటే, ఇంట్లోనే క్రమం తప్పకుండా రక్తపోటును పరీక్షించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల నిజమైన సగటు రక్తపోటు స్థాయిని తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీనికోసం 2-2-7 పద్ధతిని అనుసరించాలని సూచిస్తున్నారు. ఈ విధానంలో ఇంట్లో ఉపయోగించే ఆర్మ్ బ్లడ్ ప్రెజర్ మానిటర్‌తో ఉదయం, సాయంత్రం రోజుకు రెండుసార్లు రక్తపోటు కొలవాలి. ఇలా వరుసగా ఏడు రోజుల పాటు నమోదైన అన్ని రీడింగ్‌లను రాసి, వాటి సగటును లెక్కించాలి. ఈ సగటు విలువే వ్యక్తి వాస్తవ రక్తపోటు స్థాయిని మరింత కచ్చితంగా తెలియజేస్తుంది.

### అత్యంత సులభంగా నియంత్రించవచ్చు..

ప్రతి రీడింగ్‌ను తేదీ, సమయంతోపాటు నమోదు చేసుకోవడం వల్ల వైద్యుడికి కూడా సరైన సమాచారం అందుతుంది. అవసరమైతే చికిత్స లేదా మందుల విషయంలో మరింత సరైన నిర్ణయం తీసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. రక్తపోటుతో బాధపడుతున్న వారిలో చాలామందికి తమకు ఈ సమస్య ఉందనే విషయం కూడా తెలియదని నిపుణులు చెబుతున్నారు. హైబీపీ గుండె జబ్బులకు దారితీసే ప్రమాద కారకాలలో అత్యంత సులభంగా నియంత్రించగలిగే అంశమని పేర్కొంటున్నారు. అయితే దాన్ని నియంత్రించాలంటే ముందుగా దానిని గుర్తించడం అవసరం. అందుకే రక్తపోటును క్రమం తప్పకుండా కొలుస్తూ, స్థాయిలపై అవగాహన కలిగి ఉండడం దీర్ఘకాలిక గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# ఏ వ్యాధులు ఉంటే ఏ ఆహారం ప్రమాదమో తెలుసా.. తెలియదంటే ఇప్పుడు తెలుసుకోండి..!




సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల ఆహారం పునాది లాంటిదని అందరికీ తెలుసు. అయితే మనం తీసుకునే ప్రతి ఆహారం అందరిపైనా ఒకే రకమైన ప్రభావం చూపదు. కొన్ని రకాల ఆనారోగ్య సమస్యలు (Health Issues) ఉన్నప్పుడు ఆరోగ్యకరమైనవిగా భావించే ఆహారపదార్థాలు కూడా హాని కలిగించవచ్చు. వ్యాధిని బట్టి ఆహార నియమాలను జాగ్రత్తగా పాటించడం చికిత్సలో ఒక కీలకమైన భాగంగా వైద్యులు సూచిస్తున్నారు. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చు. మరి ఏ వ్యాధులు ఉంటే ఏ ఆహారాలు తీసుకోకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడేవారు చాలా అప్రమత్తంగా ఉండాలి. మధుమేహం ఉన్నవారు స్వీట్లు, చక్కెర పానీయాలు, మైదా ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగవంతంగా పెంచుతాయి. అధిక రక్తపోటు బాధితులు ఉప్పు, ప్యాకేజ్డ్ స్నాక్స్, ఊరగాయలు వంటి సోడియం అధికంగా ఉండే పదార్థాలను మానుకోవాలి. లేదంటే శరీరంలో నీరు నిల్వ ఉండి రక్తపోటు మరింత పెరిగే ప్రమాదం ఉంది. గుండె జబ్బులు ఉన్నవారు డీప్ ఫ్రైడ్ ఫుడ్స్, ప్రాసెస్ చేసిన మాంసం, బేకరీ పదార్థాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతాయి. ఇక కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు పాలకూర, రాగులు, జీడిపప్పు, డార్క్ చాక్లెట్ వంటివి తినకపోవడమే మంచిది. వీటిలోని ఉండే ఆక్సలేట్లు కాల్షియంతో కలిసి రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి. గౌట్ సమస్యతో బాధపడేవారు రెడ్ మీట్, కొన్ని రకాల సముద్ర చేపలు, మద్యానికి దూరంగా ఉండాలి. వీటిలోని ప్యూరిన్లు శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచి కీళ్ల నొప్పులు, వాపులకు దారితీస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు చక్కెర పానీయాలు, జంక్ ఫుడ్, మద్యపానాన్ని పూర్తిగా మానుకోవాలి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని ప్రోత్సహిస్తాయి. గ్యాస్ట్రిక్, యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారు కారం, మసాలాలు, కాఫీ వంటివి తగ్గిస్తే ఉపశమనం లభిస్తుంది. హైపోథైరాయిడిజం సమస్య ఉన్నవారు గోయిట్రోజెన్లు ఉండే క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటి ఆహారాలను వైద్యుల సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి. ఇవి థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిపై ప్రభావం చూపవచ్చు. కాబట్టి ఆహారం విషయంలో మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఏది తినాలో, ఏది తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతుంటే, వైద్యులు లేదా డైటీషియన్ సలహా మేరకు ఆహార ప్రణాళికను రూపొందించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# రోజూ మనం వాడే టూత్‌పేస్టులతో క్యాన్సర్ వస్తుందా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?

దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రోజువారీగా ఉపయోగించే అనేక వస్తువులపై భయాలు, అపోహలు కూడా వేగంగా వ్యాపిస్తున్నాయి. అలాంటి వాటిలో టూత్‌పేస్ట్ కూడా ఒకటి. టూత్‌పేస్ట్‌లో ఉండే కొన్ని రసాయనాలు క్యాన్సర్‌కు కారణమవుతాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. టూత్‌పేస్ట్ క్యాన్సర్‌కు కారణమవుతుందనేది పూర్తిగా అపోహ మాత్రమేనని చెబుతున్నారు. ఈ అపోహకు కారణం ఒకేలా వినిపించే రెండు వేర్వేరు రసాయనాలను గందరగోళానికి గురి చేయడమేనని వివరిస్తున్నారు. చాలా టూత్‌పేస్ట్‌లలో సోడియం లారిల్ సల్ఫేట్ (Sodium Lauryl Sulphate -- SLS) అనే పదార్థం ఉంటుంది. ఇది టూత్‌పేస్ట్‌లో నురుగు ఏర్పడటానికి, దంతాలను శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. అయితే కొందరు దీనిని సోడియం లారెత్ సల్ఫేట్ (Sodium Laureth Sulphate -- SLES)తో పొరపాటు పడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. SLES తయారీ ప్రక్రియలో ఏర్పడే కొన్ని ఉప ఉత్పత్తులు విషపూరిత ప్రభావాలకు సంబంధించిన చర్చల్లో ఉంటాయి. ఈ రెండు రసాయనాల పేర్లు ఒకేలా ఉండటంతోనే టూత్‌పేస్ట్ క్యాన్సర్‌కు కారణమనే అపోహ వ్యాపించిందని అంటున్నారు.



### క్యాన్సర ప్రమాదం ఉంటుందా..

SLS వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే కొంతమందిలో ఇది నోటి లోపలి పొరను స్వల్పంగా చికాకు పెట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తరచూ నోటి పుండ్లు రావడం, నోటి లోపలి చర్మం అత్యంత సున్నితంగా ఉండటం లేదా దంతాలను తోమేటప్పుడు మంటగా అనిపించడం వంటి సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రభావం కనిపిస్తుంది. ఇలాంటి సమస్యలు ఎదురయ్యే వారు SLS లేని టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తే అసౌకర్యం తగ్గే అవకాశం ఉంటుంది. అయితే ఇలాంటి సున్నితత్వం లేని వారిలో SLS సాధారణంగా సురక్షితంగానే ఉంటుంది.

### పరిశ్రమల్లో వినియోగించినా..

కొంతమంది నానా పరిశ్రమల్లో కూడా ఉపయోగించే రసాయనం కాబట్టి అది ప్రమాదకరమని భావిస్తుంటారు. అయితే ఒక పదార్థాన్ని పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నారనే కారణంతోనే అది మన ఆరోగ్యానికి హానికరమని చెప్పలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మనం ప్రతిరోజూ ఉపయోగించే నీరు కూడా అనేక పరిశ్రమల్లో వినియోగిస్తారని, కాబట్టి ఒక పదార్థం పారిశ్రామిక వినియోగంలో ఉందనే ఒక్క కారణంతో దానిని విషపూరితమని భావించడం సరైన విధానం కాదని పేర్కొంటున్నారు. అలాగే ప్రతి టూత్‌పేస్ట్ అందరికీ ఒకేలా సరిపోదని నిపుణులు చెబుతున్నారు. దంతాలు, చిగుళ్ల సున్నితత్వం, నోటి ఆరోగ్య పరిస్థితులను బట్టి టూత్‌పేస్ట్‌ను ఎంపిక చేసుకోవడం మంచిదని, అవసరమైతే దంతవైద్యుడి సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రసవానంతరం మహిళలు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి.. ఏయే సమస్యలు ఉంటాయి..?

ప్రసవం తర్వాత మహిళ శరీరం పూర్తిగా కోలుకోవడానికి, అలాగే శిశువుకు తల్లిపాలు అందించడానికి సరైన పోషకాహారం అత్యంత కీలకం. గర్భధారణ సమయంలో పోషకాహారంపై ఎంత శ్రద్ధ అవసరమో, ప్రసవానంతరం కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ దశలో సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల శరీర పునరుద్ధరణ వేగవంతమవడంతోపాటు శక్తి పెరుగుతుంది, తల్లిపాల ఉత్పత్తికి కూడా మేలు జరుగుతుంది. ప్రసవం తర్వాత శరీరం తీవ్రమైన శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటుంది. సాధారణ ప్రసవమైనా, సిజేరియన్ అయినా శరీరానికి కోలుకునే సమయం అవసరం. ఈ సమయంలో ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల కండరాల పునరుద్ధరణ, గాయాలు త్వరగా మానడం, శరీర కణజాలం మరమ్మత్తు కావడంలో సహాయపడుతుంది. గుడ్లు, పనీర్, పప్పులు, టోఫూ, చికెన్ వంటి ఆహారాలను రోజువారీ భోజనంలో చేర్చుకోవడం మంచిది.



### ఐరన్, క్యాల్షియం ఉండే ఆహారాలు..

ప్రసవ సమయంలో రక్తనష్టం జరగడం వల్ల ఐరన్ లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. అందుకే శరీరంలోని ఐరన్ నిల్వలను పునరుద్ధరించేందుకు పాలకూర, బీట్‌రూట్, బెల్లం, ఖర్జూరం, లీన్ మీట్ వంటి ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహారాలను తీసుకోవాలి. దీంతో రక్తహీనత ప్రమాదం కూడా తగ్గుతుంది. మంచి కొవ్వులు (హెల్తీ ఫ్యాట్స్) కూడా ప్రసవానంతర పోషకాహారంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. డ్రై ఫ్రూట్స్, గింజలు, విత్తనాలు వంటి ఆహారాల్లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి అవసరమైన శక్తిని అందించడమే కాకుండా హార్మోన్ల సమతుల్యతకు కూడా తోడ్పడతాయి. అలాగే ఎముకల ఆరోగ్యానికి పెరుగు, పాలు, నువ్వులు, రాగి వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది. ప్రసవం తర్వాత, ముఖ్యంగా తల్లిపాలు ఇస్తున్న మహిళలకు తగినంత నీరు తాగడం చాలా అవసరం. శరీరంలో ప్రతి కణం సక్రమంగా పనిచేయడానికి, జీర్ణక్రియ మెరుగుపడడానికి, తల్లిపాల ఉత్పత్తి సక్రమంగా సాగడానికి హైడ్రేషన్ కీలకం. రోజుకు సుమారు 2.5 నుంచి 3 లీటర్ల వరకు ద్రవాలు తీసుకోవాలి. సాధారణ నీటితోపాటు కొబ్బరి నీరు, మజ్జిగ, చికెన్ సూప్, పప్పు సూప్ వంటి పోషక విలువలు కలిగిన ద్రవాలను కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు.

### తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు..

ప్రసవానంతరం రోజుకు మూడు పెద్ద భోజనాల కంటే తక్కువ మోతాదులో తరచూ ఆహారం తీసుకోవడం మంచిది. ఇలా చేయడం వల్ల శరీరానికి నిరంతరం శక్తి అందుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా తగ్గిపోవడాన్ని నివారించవచ్చు. దీంతో ప్రసవానంతర అలసట కూడా తగ్గే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో ప్రాసెస్ చేసిన స్నాక్స్, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, అధిక కాఫీ, మద్యం వంటి వాటిని వీలైనంత వరకు తగ్గించాలి. వీటి బదులుగా తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది. ఫైబర్ తక్కువగా తీసుకుంటే మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. సాంప్రదాయ ఆహారాల్లో అజ్వైన్ (వాము), మెంతులు, జీలకర్ర, గోండ్ వంటి పదార్థాలు కూడా ప్రసవానంతర కాలంలో ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు కడుపు ఉబ్బరం తగ్గించడంలో సహాయపడతాయి. గోండ్ లడ్డూలు, వాము నీరు, మెంతులతో చేసిన వంటకాలు ప్రసవం తర్వాత కోలుకునే ప్రక్రియకు తోడ్పడతాయి.

# డబ్బు గుంజేందుకే నా పరువు తీశారు: పంజాబ్ కింగ్స్ ప్లేయర్

## తప్పుడు ఎఫ్ఐఆర్‌తో తనను బ్లాక్‌మెయిల్ చేశారన్న శశాంక్ సింగ్

### డబ్బు గుంజడానికే పరువు తీసే కుట్ర జరిగిందని ఆరోపణ

### పనిలో పెట్టుకున్న వ్యక్తికి 9 కేసుల నేర చరిత్ర ఉందని వెల్లడి

### మా వాదన వినకుండానే కేసు నమోదు చేశారంటూ ఆవేదన





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ క్రికెటర్ శశాంక్ సింగ్ తనపై, తన కుటుంబంపై ఇటీవల నమోదైన కేసుపై తాజాగా స్పందించాడు. సెలబ్రిటీగా తనకున్న పేరును దెబ్బతీసి, డబ్బు గుంజేందుకే ఓ వ్యక్తి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సంచలన ఆరోపణలు చేశాడు. తనపై దాడి జరిగిందంటూ ఓ వంట మనిషి పెట్టిన కేసు పూర్తిగా కట్టుకథ అని, ఇది పరువు తీసి డబ్బు రాబట్టేందుకు పన్నిన కుట్ర అని సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ ద్వారా వివరించాడు.గత నెలలో భోపాల్‌లోని తమ నివాసంలో పనిచేసే వంట మనిషిపై దాడి చేసి, ఫోన్ లాక్కున్నారని శశాంక్ సింగ్, ఆయన తండ్రి, రిటైర్డ్ స్పెషల్ డీజీపీ శైలేష్ సింగ్‌పై రతిబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను శశాంక్ పూర్తిగా ఖండించాడు. "నిజానిజాలు తెలుసుకోకుండా వేలమంది నన్ను దూషించారు. ఒక నిరుపేదను కొట్టిన వ్యక్తిగా నన్ను చిత్రీకరించారు. ఈ ఘటన నన్ను మార్చేసింది, జీవితాంతం గుర్తుంచుకునే పాఠాలు నేర్పింది" అని ఆవేదన వ్యక్తం చేశాడు.తమ వద్ద పనికి చేరిన వ్యక్తి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండేదని, ఇంట్లో తిరుగుతూ ఫొటోలు తీసి ఇతరులకు పంపేవాడని శశాంక్ తెలిపాడు. దీంతో మూడో రోజే అతడిని పనిలో నుంచి పంపించేశామని, అప్పుడు అతను ఆరోగ్యంగానే వెళ్లాడని స్పష్టం చేశాడు. "ఆ తర్వాత అతడు తీవ్రంగా గాయపడినట్లు వీడియోలో చూసి మేం షాక్ అయ్యాం. పోలీసు రికార్డుల ప్రకారం అతనిపై అప్పటికే హత్యాయత్నం, గృహ చౌర్యం, దాడి, బెదిరింపులు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు సహా మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదై ఉన్నాయి. తన గుర్తింపును దాచుకోవడానికి మూడు వేర్వేరు పేర్లు వాడుతున్నాడు" అని శశాంక్ వెల్లడించాడు.ఒక తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా తనపై ఒత్తిడి తెచ్చి, డబ్బు రాబట్టుకోవాలన్నదే అతని ప్రణాళిక అని తాను నమ్ముతున్నానని శశాంక్ పేర్కొన్నాడు. "సాధారణ బాధితులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికే ఇబ్బంది పడుతుంటే, మా వైపు వాదన వినకుండానే ఇంత వేగంగా కేసు ఎలా నమోదు చేశారని ఆశ్చర్యపోయాను" అని అన్నాడు. ఏప్రిల్ 30న కూడా తాను ఇలాంటి పనే చేశానని వస్తున్న వార్తలను కొట్టిపారేశాడు. ఆ రోజు తాను ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్నానని, కనీస నిజ నిర్ధారణ లేకుండా వార్తలు రాసి పరువు తీస్తున్నారని విమర్శించాడు.ఈ అనుభవంతో కొన్ని కఠినమైన పాఠాలు నేర్చుకున్నానని చెబుతూ, ప్రజలకు శశాంక్ ఒక ముఖ్యమైన సూచన చేశాడు. "ఇంట్లో పనిచేసే వారిని నియమించుకునే ముందు రిజిస్టర్డ్ ఏజెన్సీల ద్వారా, పూర్తి పోలీసు వెరిఫికేషన్ తర్వాతే తీసుకోవాలి. జాలి అనేది ఇంగితజ్ఞానాన్ని భర్తీ చేయకూడదు. సత్యానికి సమయం పట్టినా, చివరికి అదే గెలుస్తుంది" అని చెప్పుకొచ్చాడు.

# భారత జట్టులో భారీ మార్పులు.. గంభీర్ నమ్మిన బంటులపై వరుసగా వేటు?





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు ఓటముల పరంపర కొనసాగుతున్న వేళ తెరవెనుక మరో పెద్ద సంక్షోభం స్టార్ట్ అయింది. ఐర్లాండ్ చేతిలో 2--0తో, ఇంగ్లాండ్ చేతిలో 4--0 తేడాతో టీ20 సిరీస్‌లను ఘోరంగా ఓడిపోవడంతో.. ఇండియా కోచింగ్ స్టాఫ్‌లో అనిశ్చితి నెలకొంది. జట్టు ప్రదర్శనపై బీసీసీఐ త్వరలోనే రివ్యూ మీటింగ్ నిర్వహించనుండగా, ఆలోపే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బిగ్ షాక్ తగిలింది. గంభీర్ కి ఎంతో నమ్మకంగా జట్టులోకి తీసుకున్న సపోర్ట్ స్టాఫ్?లోని ఇద్దరు తప్పుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుత ఇంగ్లాండ్ టూర్ ముగిసిన వెంటనే అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్కాట్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ భారత్‌ను వీడబోతున్నట్లు తెలుస్తుంది.

**భారత్‌ని వీడి ఐపీఎల్‌లోకి:**

గత 2024లో గౌతమ్ గంభీర్ భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు, ఈ ఇద్దరు కోచ్‌లు జట్టులో జాయిన్ అయ్యారు. ఇండియన్ బౌలింగ్, బ్యాటింగ్ విభాగాలను బలోపేతం చేయడం కోసం గంభీర్ స్వయంగా వీరిద్దరిని తుది జట్టులోకి తీసుకున్నాడు. కానీ, ర్యాన్ టెన్ డోస్కాట్ టీమిండియాతో కొనసాగడానికి అంతగా ఇంట్రెస్ట్ చూపించలేదు.. ఏడాది పాటు జట్టుతో కలిసి ప్రయాణించిన తనకు ఇబ్బందిగా మారిందని ఆయన బీసీసీఐకి తెలిపినట్లు టాక్. దీనికి తోడు ఆయన ఒక ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీతో కోచింగ్ పదవి కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్త కథనాలు నడుస్తున్నాయి. మరోవైపు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా వన్డే సిరీస్ ముగిసిన తర్వాత తన భవిష్యత్తుపై తుది నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది.

**జింబాబ్వే టూర్‌కు గంభీర్ ఔట్:**

ఇంగ్లండ్ టూర్ ముగిసిన వెంటనే ఇండియన్ టీమ్ జూలై 2026 చివరి వారంలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. అక్కడ జింబాబ్వేతో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. జూలై 23న మొదటి టీ20, జూలై 25న రెండో మ్యాచ్, జూలై 26న మూడో మ్యాచ్ జరగనున్నాయి. కానీ, ఈ జింబాబ్వే పర్యటనకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ని బీసీసీఐ తప్పించింది. అతడికి రెస్ట్ ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. గంభీర్ స్థానంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ టూర్ కి తాత్కాలిక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.

**శ్రీలంక టూర్ కి కొత్త బౌలింగ్ కోచ్:**

ఒకవేళ మోర్నీ మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్కాట్ ఇద్దరూ జట్టు నుంచి తప్పుకోవాలని ఫిక్స్ అయితే, బీసీసీఐ చాలా వేగంగా స్పందించాల్సి ఉంది. ఎందుకంటే ఆ వెంటనే శ్రీలంక పర్యటనకు టీమిండియా వెళ్లబోతుంది. ఆగస్టు 2026లో జరగబోయే ఈ శ్రీలంక టూర్ లో ఇండియా రెండు టెస్టుల సిరీస్ ఆడబోతుంది. ఆగస్టు 15వ తేదీన గాలే వేదికగా మొదటి టెస్ట్, ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబో వేదికగా రెండో టెస్ట్ జరగనున్నాయి. మోర్కెల్ లేకపోతే, ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా ఉన్న టీమిండియా మాజీ పేసర్ లక్ష్మీపతి బాలాజీని శ్రీలంక టూర్‌కు తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా పంపడానికి బీసీసీఐ యోచిస్తుంది.

**ఫీల్డింగ్ కోచ్ టీ.దిలీప్‌పైనా వేటు?**

భారత్ వరుస పరాజయాలతో కేవలం అసిస్టెంట్, బౌలింగ్ కోచ్‌లు మాత్రమే కాదు, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ పోస్టుపై కూడా కత్తి వేలాడుతుంది. గత కొంతకాలంగా ఇండియన్ టీమ్ ఫీల్డింగ్ ప్రమాణాలు భారీగా పడిపోవడంతో.. బోర్డు ఆయనపై కూడా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద గంభీర్ కోచింగ్ టీమ్‌లోని సభ్యులు తప్పుకోవడానికి రెడీ కావడం, మరికొందరిపై బీసీసీఐ వేటు వేసేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో టీమిండియా సపోర్ట్ స్టాఫ్ పూర్తిగా మారిపోయే ఛాన్స్ కనిపిస్తున్నాయి.

# 230 కోట్ల ఆస్తిపరుడైనా సాధారణ జీవితం!



నాభా నటేష్ 'గోల్డెన్ అవర్' గ్లామర్ - కెరీర్, అరంగేట్రం రాబోయే చిత్రాలు



కోలీవుడ్ అత్యంత ప్రతిభావంతులైన నటులలో ధనుష్ ఒకరు. నటుడిగా, గాయకుడిగా, గీత రచయితగా, దర్శకుడిగా , నిర్మాతగా పరిశ్రమలో తనదైన ముద్ర వేసారు. కెరీర్ ఆరంభం నుండి గ్లోబల్ స్టార్ స్థాయి వరకు ఆయన ఎదిగిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకం. అంతేనా 230 కోట్ల రూపాయల ఆస్తిపరుడు. విలాసవంతమైన జీవనశైలి తో పాటు అత్యంత సంపన్న నటులలో ఒకరిగానూ నిలుస్తున్నారు. ధనుష్ ఆస్తుల విషయానికి వస్తే ఆయనకు చెన్నైలోని ప్రతిష్టాత్మకమైన పోయెస్ గార్డెన్‌లో 150 కోట్ల రూపాయల విలువైన బంగ్లా ప్రధానాకర్షణగా నిలుస్తుంది. అత్యంత భద్రత .. ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ భవనం నగరంలోని అత్యంత ఖరీదైన నివాస ప్రాంతాల్లో ఒకటి.

అంతే కాదు అళ్వార్‌పేట ప్రాంతంలో 18 కోట్ల రూపాయల విలువైన మరొక లగ్జరీ బంగ్లా కూడా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు ఆయన ఆర్థిక భవిష్యత్తుపై ఉన్న దూరదృష్టిని తెలియజేస్తున్నాయి. వాహనాల విషయానికి వస్తే ధనుష్‌కు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. సేకరణలో రోల్స్ రాయిస్ ఘోస్ట్, రోల్స్ రాయిస్ స్పెక్టర్ , బెంట్లీ కాంటినెంటల్ జిటి , ఫోర్డ్ ముస్టాంగ్ వంటి అత్యంత ఖరీదైన వేగవంతమైన వాహనాలున్నాయి. 7.5 కోట్ల రూపాయల విలువైన రోల్స్ రాయిస్ స్పెక్టర్ ఎలక్ట్రిక్ సెడాన్‌ను ఇటీవల కొనుగోలు చేసారు. ఆధునిక సాంకేతికత .. విలాసం పట్ల ఆసక్తిని చాటి చెబుతోంది. ధనుష్ ఒక్కో చిత్రానికి 20 నుంచి 35 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల ద్వారా కూడా భారీగా ఆర్జిస్తున్నారు. ప్రతి నెలా సుమారు 3 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని పొందుతుంటారని అంచనా. అంతర్జాతీయ చిత్రాల్లో నటించడం, సొంత నిర్మాణ సంస్థ వుండర్‌బార్ ఫిలిమ్స్ ద్వారా చిత్రాలను నిర్మించడం వంటివి ధనుష్ ఆర్థిక మూలాలను మరింత బలోపేతం చేస్తున్నాయి.అంతటి సంపద, విలాసాలు ఉన్నా? ధనుష్ వ్యక్తిగతంగా చాలా సాధారణంగా ఉంటుంది. బయటకు వెళ్లాలంటే పలానా బ్రాండ్ కారు ఉండాలని లేదు. ఆ సమయానికి ఏది అందుబాటులో ఉంటే అందులో వెళ్లిపోతారు. షూటింగ్ సమయంలో ఎలాంటి పరిస్థితులున్నా? సర్దుకుపోవడం ధనుష్ ప్రత్యేకతగా చెబుతున్నారు. అలాగే పనిపై చూపే నిబద్ధత ..క్రమశిక్షణే ధనుష్ ని ఈ స్థాయికి చేర్చాయి. దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో కొనసాగుతున్నా? ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటారు. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తనను తాను మలచుకోవడం ధనుష్ ప్రత్యేకత. ఆస్తులు ఎంతటివైనా? తన నటనతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల మనసుల్లో ఆయన సంపాదించుకున్న గుర్తింపు అన్నిటికంటే మిన్న. ఆర్థికంగా ఎంత ఎదిగినా? కళాత్మక విలువలను వదులుకోకుండా, నటుడిగా , దర్శకుడిగా కొత్త శిఖరాలను అధిరోహించడం ధనుష్ గొప్పతనం.



స్టైలిష్ ఫోటోషూట్ లుక్‌లో ఐశ్వర్య రాజేష్ ఆకర్షణీయమైన రూపం

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965